
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు

5

శుక్రవారం 5 డిసెంబరు 2025



గుంటూరు సీసీఐ కేంద్రంలో పత్తి ఆటో



ఆకట్టుకున్న 'ఆంధ్ర ఏకలవ్య'

- కరతాళ నీరాజనం అందుకున్న 'ఆపరేషన్ సిందూర్'
- కేఎల్‌యూలో 2వ రోజు ఉద్భవ్ ఉత్సవం



స్పీడ్ యాక్సిస్ రోడ్డు పనులు

- ఫేజ్- 2లో కి.మీ. మేర సెంటర్ కారిడార్ రోడ్డు పూర్తి
- మంతెన ఆశ్రమం నుంచి సీఎం ఇంటి వరకు పొడిగింపు
- అనుసంధానంగా రెండు అప్రోచ్‌లు
- కుడి, ఎడమ కారిడార్లలో మౌలిక సదుపాయాలు

8

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

-ఐజీ త్రివిక్రమ్ వర్మ

ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ పెద మస్తాన్

6

ఆసుపత్రికి తాళం.. సిబ్బంది సస్పెన్షన్

- ఇద్దరు డాక్టర్లు సహా 12 మందిపై వేటు
- కమిషనర్ ఆకస్మిక తనిఖీలో బయటపడిన నిర్వాకం

రూ.20 ఇస్తే..పాస్

సీసీఐ కేంద్రాల్లో రైతుల నిలువు దోపిడీ

సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతు జేబుకు చిల్లు పడుతోంది. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వాళ్లే అన్నదాతలతో ఆడుకుంటున్నారు. సాధారణంగా పరీక్షల్లో వందకు 35 మార్కులు వస్తే పిల్లలను టీచర్లు పాస్ చేస్తారు. అలానే రైతులు తీసుకొచ్చిన పత్తి బండి సీసీఐ కొనుగోలు కేంద్రంలోనికి వెళ్లాలంటే.. క్వింటాల్‌కు రూ.20లు చెల్లిస్తేనే పాస్ చేస్తున్నారు. లేదంటే లోనికి పంపేది లేదని మంకుపట్టు పడుతున్నారు. ఇది అప్పటికి చిన్న దోపిడీలా కనిపించినా.. కొనుగోళ్లు పూర్తయ్యే సరికి రూ.కోట్లకు చేరుకుంటోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని సీసీఐ కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉంది.

- లోనికి వెళ్లాలంటే.. క్వింటాల్‌కు రూ.20 ఇవ్వాల్సిందే
- దిగుమతి కూలీ రెట్టింపుతో జేబుకు చిల్లు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సాధారణంగా రైతులు తీసుకొచ్చిన పత్తి నిల్వలకు సంబంధించిన ప్రాథమిక సమాచారం నిర్ధారించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖది. ఈ పని చేసేందుకు ప్రతి సీసీఐ కేంద్రంలో మార్కెటింగ్ శాఖ సూపర్ వైజర్‌ను నియమించింది. ఆయా మండలాల నుంచి వచ్చిన రైతుల వివరాలు సీఎం యాప్, కిసాన్ యాప్‌లలో సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయం సదరు సిబ్బంది పరిశీలిస్తారు. వారు పరిశీలించిన తర్వాతే మిగిలిన కొనుగోలు ప్రక్రియ ఆరంభం అవుతుంది.

అదే అదునుగా...

ఒక వేళ మార్కెటింగ్ శాఖ సిబ్బంది (మిగతా 6వ పేజీలో)

దిగుమతి కూలీ రెట్టింపు

ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సీసీఐ కేంద్రాల్లో దింపుడు కూలీ ధరలు అమాంతం పెంచేశారు. గతంలో ఉన్న ధర కంటే రెట్టింపు కావడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు చక్రాల ఆటోలో పత్తి తీసుకువస్తే దిగుమతి కూలీ రూ.1000 నుంచి రూ.1200 వరకు తీసుకుంటున్నారు. అదే ట్రాక్టర్‌లో తీసుకు వస్తే రూ.1500 కు తగ్గకుండా తీసుకుంటున్నారు. లారీలో అయితే ఒక్కో చోట ఒక్కో ధర వసూలు చేస్తున్నారు. దిగుమతి కూలీ వ్యవహారంలో ఒకే విధానం లేక పోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. చాలా సందర్భాల్లో ఈ విషయంలో గొడవలు కూడా జరుగుతున్నాయి.

నేడు పాఠశాల పండుగ

- మెగా పీటీఎం 3.0కు విస్తృత ఏర్పాట్లు
- జిల్లాలో 1405 ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహణ

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం పేరిట నిర్వహిస్తున్న పాఠశాల పండుగకు సర్వం సిద్ధమైంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పీటీఎం) 3.0 కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ ఎలా ఉందనే అంశంతో పాటు పాఠశాలల్లో వసతులపై చర్చించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 1405 ప్రభుత్వ పాఠశాలల్లో, 15 జూనియర్ కళాశాలల్లో శుక్రవారం పీటీఎం నిర్వహణకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. 85,358 పాఠశాల విద్యార్థులు, 2,775 మంది కళాశాల విద్యార్థులు పీటీఎంలో భాగం కానున్నారు. పీటీఎం వేదికగా విద్యార్థుల హాజరు శాతంతో పాటు అసెస్‌మెంట్ నివేదికలు కూడా తల్లిదండ్రులకు అందించి వారు మరింత మెరుగుపడడానికి ఏం చేయాలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు చర్చించనున్నారు. అదే విధంగా తల్లిదండ్రుల సూచనలు, సలహాలు కూడా తీసుకుని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోనున్నారు.



ముస్తాబవుతున్న సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల



మంత్రి రవికుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయనున్న సైకిల్స్

జిల్లా స్థాయిలో ఇంకొల్లు జడ్పీ హైస్కూల్‌లో..

ఇంకొల్లు జడ్పీ హైస్కూల్ వేదికగా జరిగే జిల్లా స్థాయి పీటీఎంలో కలెక్టర్ వినోద్‌కుమార్ హాజరుకానున్నారు. మంత్రి రవికుమార్ సంతమాగులూరు ఉన్నత పాఠశాలలో, రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు ఎమ్మెల్యేలు పీటీఎంలో పాల్గొని విద్యార్థుల భవితపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం 27 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారాన్ని సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద ప్రభుత్వం కోరింది. జిల్లా వ్యాప్తంగా 150 మంది వరకు ఇలా సహకారం అందించిన వారిని విద్యాశాఖ గుర్తించింది. వీరందరి చేత పీటీఎంలో మాట్లాడించి మరింత మంది సీఎస్ఆర్ కింద ముందుకొచ్చేలా ప్రేరణ కలిగించేలా ఈ వేదికను సద్వినియోగం చేసుకునేలా కూడా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.

డీడీవోలతో సంక్షేమం చేరువ

- కార్యాలయ ప్రారంభోత్సవంలో కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్(డీడీవో) కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం వర్చువల్‌గా చిత్తూరు జిల్లా నుంచి ప్రారంభించగా బాపట్లలో శీలంవారిపాలెంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుపై నిత్యం పర్యవేక్షణకి డీడీవో కార్యాలయాలతో అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యాలయాలతో అభివృద్ధి పనుల పర్యవేక్షణ మరింత సమర్థంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పంచాయతీరాజ్ సహాయ సంచాలకులు పి.జనార్ధనరావు, డీపీవో ప్రభాకర్, బాపట్ల డీపీవో విజయలక్ష్మి, డ్వామా పీడీ విజయలక్ష్మి, ఆర్డీవో పి.గ్లోరియా, తహసీల్దార్ షేక్.సలీమా, ఎంపీడీవో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

9న అద్దంకిలో మెగా జాబ్‌మేళా

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 9న అద్దంకిలో 12 కంపెనీలతో మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్‌డెవలప్‌మెంట్ జిల్లా అధికారి మాధవి, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్, ఏడీఎస్‌డీ రవికిరణ్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ తదితరులు పాల్గొన్నారు



డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

వైభవంగా తమలపాకుల పూజ

అద్దంకి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి సందర్భంగా గురువారం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో లక్ష తమలపాకుల పూజ వైభవంగా జరిగింది. తమలపాకులతో పూజ అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గుంటూరుకు చెందిన న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత శ్రీనివాసరావు, యశోధ దంపతులు ఈ పూజకు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఏర్పాట్లను ధర్మకర్తల మండలి చైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు, దేవాలయ అసిస్టెంట్ కమిషనర్, ఈఓ తిమ్మానాయుడు పర్యవేక్షించారు. మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ప్రదక్షిణ చేస్తున్న పూజారులు, ఉభయదాతలు

216 హైవే విస్తరించాలని వినతి

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరిని కోరిన ఎంపీ తెన్నేటి



కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరితో ఎంపీ కృష్ణప్రసాద్

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిధిలో వెళ్తున్న 216 జాతీయ రహదారిని నాలుగు వరసులుగా విస్తరణకు చర్యలు తీసుకోవాలని లోక్‌సభ ప్యానల్ స్పీకర్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరిని కోరారు. ఈ మేరకు గురువారం కేంద్రమంత్రికి ఎంపీ వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరణాత్మక నివేదిక తయారీ కోసం వెంటనే కన్సల్టెంట్‌ను నియమించాలని కోరారు. జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతమైతే ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగు పడటంతోపాటు ఆర్థికాభివృద్ధికి, తీరప్రాంత పర్యాటకానికి సహకరిస్తుందని కేంద్రమంత్రికి వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెన్నేటి తెలిపారు.

వెదుళ్లపల్లిలో బధిరులకు డిగ్రీ కళాశాల

- ప్రభుత్వం ఆధ్వర్యంలో మొదటగా ఏర్పాటు
- సీఎం చంద్రబాబు ప్రకటనపై సర్వత్రా హర్షం

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లో బధిరుల కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో తొలిగా బాపట్ల మండలం వెదుళ్లపల్లిలో ఏర్పాటు కానున్నది. విజయవాడ, హైదరాబాద్‌లో ప్రైవేటుగా కళాశాలలు ఉన్నాయి. కాగా బాపట్లలో ప్రత్యేకంగా ప్రభుత్వమే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతున్నది. వెదుళ్లపల్లిలో దశాబ్దాలుగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బధిరుల ఆశ్రమ పాఠశాల, జూనియర్ కళాశాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ బాపట్ల, పొదిలి, కనిగిరి, విజయవాడ, విజయనగరం, భీమవరం తదితర ప్రాంతాలకు చెందిన వారు ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకుంటున్నారు. పాఠశాలలో 94 మంది, కళాశాలలో 50 మంది విద్యార్థులు ఆశ్రయం పొంది విద్యను అభ్యసిస్తున్నారు. ఇంటర్మీడియట్ తర్వాత ఆర్థిక స్థోమత ఉన్నవారు ప్రైవేట్ కళాశాలలకు వెళుతుండగా లేనివారు ఇంటర్మీడియట్‌తో చదువును ఆపేస్తున్నారు. ఈ క్రమంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బధిరులకు డిగ్రీకళాశాల ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.



వెదుళ్లపల్లిలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల

అద్దంకిలో.. మద్యం వార్

- అక్రమ మద్యం అమ్మకాలపై నిరసనాగ్రహం
- నాలుగు రోజులుగా బార్ మూత.. ఎక్సైజ్‌స్టేషన్‌లో తాళాలు

అద్దంకి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అద్దంకిలో మద్యం వార్ సాగుతుంది. రెస్టారెంట్లు, డాబాలలో మద్యం అక్రమ అమ్మకాలకు నిరసనగా నాలుగు రోజుల క్రితం అద్దంకిలోని బార్‌ను నిర్వాహకులు మూసివేశారు. మద్యం అక్రమ అమ్మకాలు నిలిపే వరకు బార్‌ను తెరిచేది లేదని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి పోవటంతో గురువారం ఒంగోలు నుంచి ఎక్సైజ్ విజిలెన్స్ అధికారులు అద్దంకి వచ్చారు. ఈ నేపథ్యంలో తనిఖీలకు వచ్చిన అధికారుల తీరును నిరసిస్తూ అద్దంకిలోని బార్ నిర్వాహకులకు సంఘీభావంగా అద్దంకిలోని మూడు, తిమ్మాయపాలెంలోని ఓ మద్యం షాపులను మూసి వేసిన నిర్వాహకులు తాళాలను అద్దంకి ఎక్సైజ్ కార్యాలయంలో అప్పగించారు. విచారణకు వచ్చిన అధికారి తమను బెదిరించడంతో షాపులు మూసివేసినట్లు నిర్వాహకులు చెబుతుండగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో విచారణ చేసి యజమానులతో సమావేశం నిర్వహించేందుకు తాము వచ్చినట్లు తెలిపారు. అయితే స్థానిక అధికారులు ఉదాశీనత వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొందరు అధికారులు మద్యం షాపుల నిర్వాహకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో మద్యం షాపుల నిర్వాహకుల మధ్య వార్ నెలకుని షాపులు మూసి వేసి నిరసన తెలిపే వరకు వచ్చినట్లు తెలుస్తుంది.



అద్దంకిలోని శింగరకొండ రోడ్డులో మూసి ఉన్న రెస్టారెంట్ అండ్ బార్

ఆలయాల నిర్మాణానికి..

శ్రీవాణి ట్రస్టు సహకారం

● ఈ నెల 15 వరకు దరఖాస్తులకు అవకాశం

పొన్నూరుటౌన్, డిసెంబరు4 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆలయాల నిర్మాణానికి సహకారం అందిస్తారని దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు గురువారం తెలిపారు. ఈ నెల 15లోగా ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు దేవదాయశాఖ జిల్లా అధికారులకు అందజేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ పథకం కోసం ఐదు సెంట్ల లోపు స్థలం ఉంటే ఏ కేటగిరీ కింద రూ.10 లక్షలు, 5 నుంచి 8 సెంట్లు స్థలం ఉంటే బీ క్యాటగిరీ కింద రూ.15 లక్షలు, 8 నుంచి 10 సెంట్లు స్థలం ఉంటే సీ క్యాటగిరీ కింద రూ. 20 లక్షలు ఆలయ నిర్మాణ ప్రతిపాదనలు ఉండాలని తెలిపారు. పట్టా స్థలం అయితే భూ యజమాని అంగీకార పత్రం పోరంబోకు స్థలం అయితే పంచాయితీ కార్యదర్శి అంగీకార పత్రం, దరఖాస్తుతో పాటు అందజేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ పథకం కోసం దరఖాస్తులను స్థానిక ఎమ్మెల్యే లేఖ, హిందూ సంస్థల ప్రతిపాదనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. అయితే ఎంపిక చేసిన స్థలంలో గతంలో ఎటువంటి ఆలయ నిర్మాణం చేసి ఉండకూడదని తెలిపారు. అలాగే గతంలో నిర్మాణం చేసి ప్రతిష్ఠ చేయకుండా ఉన్న వాటిని పూర్తి చేయడానికి కూడా దేవదాయ శాఖ అధికారులు సహకారం అందించనున్నట్లు చెప్పారు.

డిప్యూటీ ఎంపీడీవోలకు పోస్టింగ్

● ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పంచాయతీలకు గ్రేడ్‌లు కేటాయించిన నేపథ్యంలో డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించిన అధికారులకు గురువారం పోసింగ్ ఇస్తూ కలెక్టర్ కృతికా శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 28 మంది డిప్యూటీ ఎంపీడీవోలకు మండలాలను కేటాయించారు. చిలకలూరిపేట డిప్యూటీ ఎంపీడీవోగా ఎన్.రామ బ్రహ్మనాయుడు నియమితులయ్యారు. అలాగే యడ్లపాడు మండలానికి పీవీ నాగిరెడ్డి, నాదెండ్లకు ఎస్.వెంకట్రావు, నరసరావుపేట జి.వెంకటపతి, రొంపిచర్ల ఎస్‌వీ కోటేశ్వరరావు, అచ్చంపేట కె.శ్రీనివాసరావు, బెల్లంకొండ రామావత్ నరసింహనాయక్, క్రోసూరు షేక్ మహబూబ్ సుభాని డిప్యూటీ ఎంపీడీవోలుగా నియమితులయ్యారు. పెదకూరపాడు మండలానికి ఎస్.విజయశ్రీ, రాజుపాలెం ఎస్.శ్యాంప్రసాద్, నకరికల్లు ఎ.సాయికృష్ణ, ముప్పాళ్ల, కె.వెంకటశివ ప్రసాద్, సత్తెనపల్లి ఎ.కిషోర్‌బాబు, బొల్లాపల్లి పి.ఆదినారాయణ, ఈపూరు పి.ఉపేంద్ర హరిశ్రీనివాసరావు, నూజెండ్ల పి.మల్లికార్జునరావు, శావల్యాపురం ఎం.ఆంజనేయప్రసాద్, వినుకొండ జి.బాల కోటేశ్వరరావు, దాచేపల్లి బి.సాంబిరెడ్డి, గురజాల పి.విశ్వరూపాచారి, మాచవరం పి. ఉషారాణి, పిడుగురాళ్ల కె.స్వామి నాయక్, కారంపూడి ఎన్.శ్రీనివాసరెడ్డి, రెంటచింతల ఎస్.జయబాబు, దుర్గి టీవీవీ ప్రసాద్, మాచర్ల పి.శ్యాంసుందర్, వెల్దుర్తి మండలం డిప్యూటీ ఎంపీడీవోగా ఎం.శ్రీనివాసరావు నియమితులయ్యారు.

రైతు ద్రోహి జగన్.. దమ్ముంటే అసెంబ్లీకి రావాలి

ఈపూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రైతు ద్రోహిగా పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్‌రెడ్డి చరిత్రకెక్కాడని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విమర్శించారు. రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వకుండా వారిని అన్ని విధాలుగా దోపిడీ చేస్తూ దోపిడీదారుడుగా మిగిలిపోయారని ఆరోపించారు. గ్లోబల్ ప్రచారంతో మోసపూరితమైన మాటలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కిరాయి మీడియాను ఉపయోగిస్తున్నాడని ఆయన మండిపడ్డారు. రైతు బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తప్పుగా మాట్లాడుతూ రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలను సైంధవుడులా అడ్డుకుంటున్నారని జీవీ దుయ్యబట్టారు.

సూపర్‌ంటెండెంట్ సార్!

● మార్చురీ వద్ద..మరోసారి మారు వేషంలో జీజీహెచ్ సూపరింటెండెంట్

● మృతుడి బంధువుల ఆందోళనకు పరిష్కారం



మారు వేషంలో మృతుల బంధువుల పక్కన కూర్చున్న రమణ యశస్వి

గుంటూరు మెడికల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మరోసారి మారువేషం వేశారు. జీజీహెచ్‌లో మృతుల బంధువుల ఆందోళనకు కారణం తెలుసుకుని.. న్యాయం చేసేందుకు ఆయన మృతుని బంధువులా వచ్చారు. గుంటూరు నల్లచెరువుకు చెందిన దారం రాంబాబు అనే వ్యక్తి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం జీజీహెచ్‌లో చేరాడు. ఐసీయూలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వల్లే రాంబాబు మృతి చెందాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో ఆందోళనకు దిగారు. మృతదేహాన్ని తీసుకునేందుకు నిరాకరించారు. దీంతో రాంబాబు మృతదేహాన్ని ఆస్పత్రి సిబ్బంది మార్చురీకి తరలించారు. గురువారం ఉదయం కూడా కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళన కొనసాగించారు. దీంతో.. వాస్తవాలు తెలుసుకుని వారికి న్యాయం చేసేందుకు గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి రంగంలోకి దిగారు. స్వెట్టర్, తలకు మంకీ క్యాప్ ధరించి, మృతుడి తరపున బంధువులా మారు వేషంలో అక్కడి వచ్చారు. చలిలో కూడా ఉదయం 8 గంటల నుంచి 9.40 వరకు మార్చురీ వద్దే కూర్చున్నారు. మృతుని బంధువులతో మాట్లాడారు. వైద్యుల భావవ్యక్తీకరణ సరిగా లేకపోవడమే గొడవకు మూలకారణమని తెలుసుకున్నారు. అనంతరం 'మీరు సూపరింటెండెంట్‌ను కలసి మాట్లాడండి.. ఆయన మీకు న్యాయం చేస్తారు' అని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

సూపరింటెండెంట్ చాంబర్‌లో అసలు విషయం

ఎట్టకేలకు ఉదయం 11.30 గంటలకు రాంబాబు కుటుంబ సభ్యులు సూపరింటెండెంట్ చాంబర్‌కు వచ్చారు. అక్కడున్న సూపరింటెండెంట్‌ను చూసి.. ఉదయం మారువేషంలో వచ్చి తమతో మాట్లాడింది ఆయనేనని గుర్తుపట్టారు. సూపరింటెండెంట్ స్పందిస్తూ.. 'మీకు న్యాయం చేసేందుకు.. జరిగిందేమిటో తెలుసుకొనేందుకే నేను అక్కడికి వచ్చాను' అని వారితో చెప్పారు. తాను ఐసీయూ సీసీ టీవీ ఫుటేజ్‌తో పాటు కేసు షీటు, వైద్యపరీక్షల వివరాలు పరిశీలించానని, రాంబాబుకు వైద్య సేవల్లో ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదని, జబ్బు తీవ్రత వల్లే ఆయన మృతి చెందాడని వారికి వివరించారు. అనంతరం వారికి నచ్చజెప్పి ఫ్రీజర్ ఉన్న అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. దీంతో మృతుడి బంధువులు కూడా శాంతించి మృతదేహాన్ని తీసుకుని వెళ్లిపోయారు. అనంతరం సూపరింటెండెంట్ వైద్య సిబ్బందికి కూడా క్లాసు పీకారు. సిబ్బంది పనితీరుని అంచనా వేయడానికి ఆయన తరచూ మారువేషంలో వస్తుంటారు.

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

● 20 సూత్రాల అమలు కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్



మాట్లాడుతున్న లంకా దినకర్, పాల్గొన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవా

గుంటూరు(తూర్పు), డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని 20 సూత్రాల అమలు కార్యక్రమం చైర్మన్ (స్వర్ణాంధ్ర - వికసిత్ భారత్) లంకా దినకర్ అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ తమీమ్ అన్సారీయా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవాతో కలిసి వైద్య, ఆరోగ్య, విద్యా శాఖ, మౌలిక సదుపాయాల కల్పన శాఖలతో ఆయన సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర పథకాలు అమలు తీరును సమీక్షించి, పురోగతికి అవసరమైన సూచనలు చేశారు. ఆయుష్మాన్ భారత్ నమోదు సంఖ్య మరితంగా పెరగాలని సూచించారు. 70 ఏళ్లు దాటిన వారి ఇంటి వద్దే రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ క్యాంటీన్లతో పిల్లల బడిబాట పట్టారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పీఎం శ్రీ పాఠశాలలపై త్వరలోనే ఆకస్మిక తనిఖీలు చేపడతామని స్పష్టం చేశారు. జిల్లాలో అమృత్-2 కింద నగరంలోని గోరంట్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు నిధులను మంజూరు చేసామని, త్వరలోనే పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో షేక్ ఖాజావలీ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగారావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కల్యాణ చక్రవర్తి, డీపీఓ శేష శ్రీ, ఐసీడీఎస్ పీడీ జ్ఞాన ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనకరంగా జిల్లా ఆరోగ్యం

20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ వెల్లడించిన రక్త నమూన పరీక్షల ఫలితాల గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయి. జిల్లాలో 85,348 సాధారణ రక్తపరీక్షలు నిర్వహించగా 1,054 మందికి, 33,304 గర్భిణులకు పరీక్షలు చేయగా 25 మందికి హెచ్‌ఐవీ పాజిటివ్ వచ్చిందన్నారు. 59, 228 యూనిట్ల రక్తాన్ని సేకరించగా అందులో 69 అనుమానాస్పద రక్త నమూనాలను పరీక్షలకు పంపగా 15 యూనిట్లలో హెచ్‌ఐవీ కనపడిందని, దీనిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో 19 -45 మధ్య వయస్సు ఉన్నవారిలో 2025-26కు 3,353 అనీమియా కేసులు గుర్తించినట్టు చెప్పారు. 18 ఏళ్లు పైబడిన వారు 17.95 లక్షల మంది ఉంటే ఓరల్ క్యాన్సర్ 205, రొమ్ము క్యాన్సర్ 508, సెర్వికల్ క్యాన్సర్ 307 మందికి ఉన్నట్టు తెలిపారు. మొత్తం జిల్లాలో 22.42 లక్షల జనాభాలో ప్రస్తుతం 4,339 టీబీ కేసులు ఉండగా, 83 మంది మరణించారని, హెచ్‌ఐవీ పాజిటివ్ ఉన్న టీబీ కేసులలో 8 మంది మరణించారని, ఇతర కారణాలుతో టీబీ కేసులు 92 ఉంటే అందులో 6 మంది మరణించారని వివరించారు. జిల్లాలో మొత్తం 9.09 లక్షల అర్హులైన వారికి ఇప్పటివరకు 8.79 లక్షల పీఎంజేఏవై కార్డులు పంపిణీ చేశామన్నారు. 70 సంవత్సరాలు పైబడిన వారు 1.55 లక్షల లబ్ధిదారులు ఉంటే ఇప్పటి వరకు 14.50 వేల మంది మాత్రమే కార్డులు తీసుకున్నారని వివరించారు. స్కూల్ ఐ స్క్రీనింగ్ కార్యక్రమం క్రింద జిల్లాలో 360 పాఠశాలలో కంటి పరీక్షలను 43,950 మందికి చేయగా, 3147 మందికి కళ్లజోళ్లు అందిచినట్లు చెప్పారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం

విజయపురిసౌత్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం గురువారం నాటికి 579.20 అడుగులు ఉంది. ఇది 280.69 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6097 క్యూసెక్కులు, ఎస్‌ఎల్‌బిసి ద్వారా 1200 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 16,797 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 16,797 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలలో నీటి నిల్వ

అచ్చంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో గురువారం 43.98 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి రెండు వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతున్నాయి. ప్రాజెక్టు వద్ద లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతోంది.

జడ్పీ చైర్‌పర్సన్‌కు ఊరట



హెనీ క్రిస్టీనా

తెనాలి అర్బన్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనాపై అభియోగాన్ని సివిల్ జడ్జి కోర్టు గురువారం తోసిపుచ్చింది. పట్టణానికి చెందిన మండ్రు సరళకుమారి అనే మహిళ 2022 జడ్పీటీసీ ఎన్నికల్లో క్రిస్టీనా ఎస్‌సి కాదని, నలుగురు సంతానం ఉన్నారంటూ కోర్టులో కేసు వేశారు. విచారణ అనంతరం జడ్జి పవన్‌కుమార్ పిటిషన్‌ను కొట్టివేశారు.

ఆసుపత్రికి తాళం.. సిబ్బంది సస్పెన్షన్

● ఇద్దరు డాక్టర్లు సహా 12 మందిపై వేటు

● కమిషనర్ ఆకస్మిక తనిఖీలో బయటపడిన నిర్వాకం



తాళం వేసిన గణపవరం పీహెచ్‌సీ

గుంటూరు సిటీ, నాదెండ్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రికి తాళాలు వేసి ఇళ్లకు వెళ్లిపోయిన వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందిపై వేటుపడింది. పల్నాడు జిల్లా గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు డాక్టర్లు సహా 12 మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఆరోగ్యశాఖ డైరెక్టర్ కె.పద్మావతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ వీర పాండ్యన్ గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 24 గంటల పాటు తెరిచి ఉంచాల్సిన ఆసుపత్రికి తాళాలు వేసి ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో విధుల్లో అలసత్వం ప్రదర్శించిన ఆసుపత్రి సిబ్బంది పై చర్యలకు ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న డాక్టర్ కవిత అనసూయదేవి, డాక్టర్ ఎల్.ప్రసాద నాయక్, ఎంపీహెచ్‌ఈఓ కె.శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ అంజమ్మ, సీనియర్ అసిస్టెంట్ బి.హనుమంతనాయక్, స్టాఫ్ నర్స్‌లు బి.అరుణ, ఎస్.విజయ, ఎస్కే. మస్తాన్ బీ, ల్యాబ్ టెక్నీషియన్ అరుణకుమారి, సూపర్వైజర్లు షేక్ రెహ్మాన్ బాషా, జానకీ దేవి, ఎఫ్‌ఎన్‌ఓపీ ఎస్.పుట్టలమ్మను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సస్పెండ్ అయిన వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందిని హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లొద్దని ఆదేశాల్లో పేర్కొన్నారు. వారి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పల్నాడు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రవిని హెల్త్ డైరెక్టర్ ఆదేశించారు.

డిప్యూటేషన్‌పై సిబ్బంది

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సస్పెండైన సిబ్బంది స్థానంలో కొత్తగా సిబ్బందిని నియమించారు. డాక్టర్ హరిహరణ్, డాక్టర్ ఎస్కే. సుమియా, స్టాఫ్ నర్సులు నాగరాజు, సురేఖ, కృష్ణవేణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా సతీష్, ఎంపీహెచ్‌ఈఓగా శేషగిరి, సీనియర్ అసిస్టెంట్ విజయకుమారి, సూపర్వైజర్ బాలకోటేశ్వరి బాయ్‌ని డిప్యూటేషన్‌పై గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	143, 152, 163
చికెన్ విత్ స్కిన్(కిలో)	274.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	284.00

ఏఆర్ ఎస్ఐని కాపాడిన ఎస్ఐ ఖాజావలి

తాడేపల్లి టౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్ద విధులు నిర్వహిస్తుండగా.. అస్వస్థతకు గురైన ఏఆర్ ఎస్ఐని తాడేపల్లి ఎస్ఐ ఖాజావలి కాపాడారు. జగన్ ఇంటి సెక్యూరిటీ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న ఏఆర్ ఎస్ఐ సింగ్ అకస్మాత్తుగా కింద పడిపోగా.. నోటి నుంచి నురగ వచ్చి అపస్మారక స్థితికి వెళ్లారు. తోటి సిబ్బంది గమనించి తాడేపల్లి పోలీసులకు సమాచారం అందించారు. సమయానికి అంబులెన్స్ రాకపోవడంతో.. సంఘటన స్థలానికి వచ్చిన తాడేపల్లి ఎస్ఐ ఖాజావలి హుటాహుటిన ఏఆర్ ఎస్ఐని తన వాహనంలో ఎక్కించుకొని సమీపంలో ఉన్న మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. సకాలంలో వైద్యం అందడంతో ఎస్ఐ సింగ్ కోలుకున్నారు. తాడేపల్లి సీఐ వీరేంద్ర, ఇతర సిబ్బంది ఎస్ఐ ఖాజావలిని అభినందించారు.

ప్రపంచ బ్యాంకు, ఏడీబీ టెక్నికల్ మిషన్ ప్రారంభం

● వారం రోజులపాటు కొనసాగనున్న కార్యక్రమం



సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు, అధికారులు

తుళ్లూరు, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ), ఏపీ సీఆర్డీఏ జాయింట్ టెక్నికల్ మిషన్‌ను గురువారం సీఆర్డీఏ ప్రారంభించింది. ఈ కార్యక్రమం రాజధాని అమరావతిలోని సీఆర్డీఏ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ వరకు వారం రోజులపాటు జరుగనుంది. ఇందులో అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం (ఏఐయూడీపీ) కింద రాజధాని నిర్మాణంలో భద్రతా ప్రమాణాల అమలు, భాగస్వాముల భాగస్వామ్యం, పీపీపీ ప్రణాళిక, కాంట్రాక్టుల నిర్వహణ, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన కార్యకలాపాలపై చర్చలు జరుగుతాయి. తొలిరోజైన గురువారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో లింగ ఆధారిత హింస (జీబీవీ) లైంగిక దోపిడీ, వివక్ష (ఎస్‌ఈఏ), లైంగిక వేధింపులు (ఎస్‌హెచ్) అనే అంశాలపై ప్రపంచ బ్యాంకు, ఏడీబీ బృందంలో ప్రపంచ బ్యాంకు సీనియర్ జెండర్ స్పెషలిస్ట్ జయా శర్మ, జీబీవీ కన్సల్టెంట్ శృతి మున్షి, గుంటూరు వన్‌స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సెలర్ విజయలక్ష్మి, సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారుల, కాంట్రాక్టర్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

దాచేపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యుత్ నూతన లైన్ల నిర్మాణం చేస్తూ ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని పెదగార్లపాడు గ్రామంలో జరిగింది. గురువారం దాచేపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెదగార్లపాడు సమీపంలో 133కేవీ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కరెంటు వైర్లు లాగుతుండగా ప్రమాదవశాత్తు హెవీ లైన్ తగలటంతో తెలంగాణలోని కొత్తగూడెం జిల్లా సత్యనారాయణపురం గ్రామానికి చెందిన బోరారు రుక్‌మద్(29) అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

594 కేజీల గంజాయి ధ్వంసం



పశ్చిమ గోదావరి ఎస్పీ బద్నాన్ నయీం అస్మి, ఇతర అధికారులు

యడ్లపాడు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పశ్చిమగోదావరి జిల్లాలో పట్టుబడిన గంజాయిని ఆ జిల్లా పోలీసులు గురువారం ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ బద్నాన్ నయీం అస్మి చైర్మన్‌గా ఉన్న డ్రగ్స్ డిస్పోజబుల్ కమిటీ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా 21 కేసులలో పట్టుబడిన 594.84 కిలోల గంజాయిని గట్టి బందోబస్తు నడుమ యడ్లపాడు మండలం కొండవీడు రెవెన్యూ పరిధిలోని జిందాల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంటుకు తరలించారు. జిందాల్ పవర్ ప్లాంటులోని రెండవ బాయిలర్‌లో గంజాయి వేసి ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్లాంటు ప్రెసిడెంట్ ఎంవీ చారికి, సిబ్బందికి, ఈగల్, ఎక్సైజ్, రెవెన్యూ ఫైర్, పొల్యూషన్ అధికారులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరిజిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, భీమవరం టూటౌన్ ఇన్‌స్పెక్టర్ జి.కాళీచరణ్, ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవీంద్ర, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఇస్వరాజ్యలక్ష్మి, డీసీఆర్‌బీ ఎస్సై విక్రమ్ పాల్గొన్నారు.

మేనమామ అప్పు తీర్చి.. మేనల్లుడి ఆత్మహత్య



షేక్ అహ్మద్ (ఫైల్ ఫొటో)

పెదకాకాని, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మేనమామ మోసగించడంతో మేనల్లుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని తక్కెళ్లపాడులో గురువారం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. తక్కెళ్లపాడుకు చెందిన షేక్ అహ్మద్(26) అనే యువకుడు అదే గ్రామంలో ఉంటున్న తన మేనమామ ఆర్థిక ఇబ్బందులు తీర్చాడు. ప్రైవేట్ ఫైనాన్స్‌లో తన ఇల్లు తాకట్టు పెట్టి రూ.4లక్షలు మేనమామకు ఇచ్చాడు. రుణానికి సంబంధించిన కిస్తీలను తన మేనమామ కట్టకపోవడంతో మనస్థాపానికి గురైన అహ్మద్ ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన మృతికి కారణం తన మేనమామేనని సూసైడ్ నోట్ రాశాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ పెద్ద మస్తాన్



లంచం నగదుతో పట్టుబడ్డ ఏఈ పెద్ద మస్తాన్

కారంపూడి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కారంపూడి విద్యుత్ శాఖ ఏఈ కె.పెద్ద మస్తాన్ రూ25వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహీందర్ నేతృత్వంలోని బృందం గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆయనను అదుపులోకి తీసుకుంది. కారంపూడికి చెందిన మస్తాన్‌వలిని ఇంజనీరింగ్ వర్క్స్ షాపునకు సంబంధించి కేటగిరి-2 మీటరు కోసం మూడు నెలల నుంచి తిప్పుకుంటూ.. విద్యుత్ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. మీటరు ఇవ్వడానికి డబ్బులు కూడా డిమాండ్ చేయడంతో మస్తాన్‌వలి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏఎస్పీ మహీందర్ విలేకరులతో మాట్లాడుతూ పట్టుబడ్డ ఏఈ పెద్ద మస్తాన్ గతంలో రాజుపాలెం, మాచవరం మండలాల్లో పనిచేశారన్నారు. ఎవరైనా లంచం అడిగితే బాధితులు 1064 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించాలని సూచించారు. ఈ దాడిలో ఏసీబీ సీఐలు నాగరాజు, మన్మథరావు, ఎస్ఐలు సతీష్‌బాబు, సుబ్బారావు పాల్గొన్నారు.

45,479 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 42,461 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 45,479 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 9,854 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	10000	17000	334	10500	16700
నెంబరు. 5	11500	15500	నెంబరు. 5	11000	15300
273	---	---	273	---	---
341	10500	16800	341	12000	17000
4884	---	---	4884	12000	14200
సూపర్ 10	---	---			
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	15500	తేజ	11000	14800
షార్క్-1	----	----	బ్యాడిగి 355	11000	17200
బ్యాడిగి	10500	17100	దేవనూరు డీలక్స్	10500	16000
దేవనూరు డీలక్స్	11000	16500	తాలుకాయలు	5000	7800
ఆర్మూరు	10500	13300			

రూ.20 ఇస్తే.. పాస్

(5వ పేజీ తరువాయి)

వివరాలు నిర్ధారించకపోతే సీసీఐ కేంద్రంలోకి ప్రవేశించే అవకాశం ఉండదు. రైతుల ఇటువంటి అవసరాన్ని ఆధారం చేసుకొని క్వింటాల్‌కు రూ. 20 ఇస్తేకానీ, పత్తి లోడ్‌ను పాస్ చెయ్యమని సిబ్బంది తెగేసి చెబుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వే బ్రిడ్జి బరువు ఆధారంగా నగదు ముందే వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన ప్రతి రైతు కనీసం రూ. 200 నుంచి రూ.400 వరకు చెల్లించి లోపలికి వెళ్లాల్సి వస్తుందని అంటున్నారు. గతంలో కూడా ఇదే వ్యవహారంపై దుమారం రేగింది. మార్కెటింగ్ సిబ్బంది చేస్తున్న వసూళ్ల దందాపై ఒక వ్యక్తి రాష్ట్ర మార్కెటింగ్ కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు. ప్రతి సంవత్సరం ఈ విధానంలో భారీ మొత్తంలో వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

రూ. 20 అంటే సామాన్యం కాదు

సీసీఐ కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి క్వింటాల్ పత్తికి రూ. 20 వసూలు చేస్తున్నారన్నది చిన్న విషయంగా తోచినా.. సీజన్ మొత్తంలో అది పెద్ద మొత్తం గానే కనిపిస్తుంది. ఉదాహరణకు గతేడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 9.50 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. అప్పుడు కూడా క్వింటాల్‌కు రూ. 20 వసూలు చేసినట్లు పలువురు మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ లెక్కన గత ఏడాది సుమారుగా రూ. 1.90 కోట్లు వసూలు చేసినట్లు స్పష్టం అవుతుంది. ఇలా వసూలు చేసే సొమ్ము ఆ శాఖ లోని కీలకమైన వారి వద్దకు చేరుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. అందువల్ల ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అవి బుట్టదాఖలు అన్నట్లుగానే ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొల్లూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కె.సుధాకరబాబు గురువారం తెలిపారు. శుక్రవారం గాజుల్లంక ఫీడర్‌పై ఉన్న ఆవులవారిపాలెం, గాజుల్లంక, పెసర్లంక గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపి వేస్తారన్నారు. ఆయా గ్రామాల్లోని వినియోగదారుల సహకరించాలని ఏఈ కోరారు.

ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న బాపట్ల ఫార్మసీ కళాశాల ఎన్ ఎస్ఎస్ వలంటీర్లు

బాపట్లరూరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మరుప్రోలువారిపాలెంలో నాలుగో రోజు గురువారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని కొనసాగించారని కళాశాల ప్రిన్సిపాల్ టీఈజీకే మూర్తి తెలిపారు. శిబిరంలో భాగంగా సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం సహకారంతో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారని ఎన్ఎస్ఎస్ అధికారి పూర్ణచంద్రరావు తెలిపారు.

దేవదాయ భూముల పరిశీలన



భూములను పరిశీలిస్తున్న రెవెన్యూ, దేవదాయ శాఖాధికారులు

పిట్టలవానిపాలెం, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని అల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంకు సంబంధించిన భూములను జాయింట్ ఇన్‌స్పెక్షన్ ద్వారా పిట్టలవానిపాలెం రెవెన్యూ దేవదాయశాఖాధికారులు గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, దేవదాయశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, చందోలు శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానం సీనియర్ సహాయకులు నాగుల శ్రీనివాసరావు, కొండవీటి శ్రీనివాసరావు, ఎంఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో వీరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

9న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో పోటీలు

పిట్టలవానిపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాజీపాలెం కేవీఆర్ కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో స్పాన్సర్ మంతెన వెంకటరాజు సేవాసమితి ఆధ్వర్యంలో చంపాటి చిన సూరపరాజు సౌభాగ్యమ్మల సొసైటీ మర్రిపూడి వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రస్థాయి పురుషుల విభాగంలో 5కె రన్ పోటీలు, సీనియర్ బాలుర విభాగంలో 3కేరన్, బాలికల విభాగంలో 2కేరన్ పోటీలు బాపట్ల నియోజకవర్గ పరిధిలోని ఉన్నత పాఠశాలలో ఈనెల9వ తేది జరుగుతాయని ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొనాలని తెలిపారు. అదేరోజు 9వతేదీ మంగళవారం మధ్యాహ్నం 12.30గం నిమిషాల లోపు తమపేర్లను నమోదు చేసుకోవాలని మంతెన వెంకటరాజు సేవ సమితి నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 9440529307, 9059808491లను సంప్రదించాలన్నారు.

ధ్యానంతో ఆరోగ్యం.. ఆత్మజ్ఞానం



గురువాణి ధ్యాన కేంద్రంలో మాట్లాడుతున్న ధ్యాన మాస్టర్ బండ్లమూడి వెంకటేశ్వరరావు

కర్లపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ధ్యానంతో ఆరోగ్యం ఆత్మజ్ఞానం కలుగుతుందని వెంగళాయపాలెం ధ్యాన మాస్టర్ బండ్లమూడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కర్లపాలెం పంచాయతీలోని గణపవరం రోడ్డులోని గురువాణి ధ్యాన కేంద్రంలో పౌర్ణమి ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రమం తప్పకుండా పిరమిడ్ కేంద్ర ధ్యానం చేయడం వల్ల మూడింతల అధిక శక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూనం చంద్రశేఖర్, లీలాకుమారి పాల్గొన్నారు.

దాడిచేసిన వ్యక్తులపై కేసు

బాపట్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఇమ్మడిశెట్టివారిపాలెంలో చికెన్ స్టాల్‌లో పనిచేస్తున్న యువకుడిని కొట్టిన నలుగురిపై పట్టణ ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చికెన్ కొనుగోలు విషయంలో తలెత్తిన వివాదంలో గురువారం ఉదయం చికెన్ స్టాల్‌లో పనిచేస్తున్న బిహార్‌కు చెందిన ఇస్తాకర్‌ను మరుప్రోలు వారిపాలెంకు చెందిన దాసరి మరియదాసు, దాసరి పౌల్, రేగులగడ్డ తుఫాన్, మెరుగ వలియకుమార్‌లు తీవ్రంగా కొట్టారు. క్షతగాత్రుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కోటిసంతకాల సేకరణ

రేపల్లె, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో మంజూరు చేసిన వైద్యశాలను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వమే నిర్మించాలని వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఓబేదు అన్నారు. గురువారం పట్టణంలోని 8వవార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 8వవార్డు ఇన్‌చార్జ్‌గా దూళిపాళ్ళ నవ్యని నియమించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చదలవాడ శ్రీనివాసరావు, పట్టెం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి అవకాశాలతో గ్రామీణ మహిళలకు ఆర్థిక స్థిరత్వం

● ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు
● మహిళలకు పాడి పశువుల పంపిణీ



డ్వాక్రా మహిళలకు పాడి పశువులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్థిరత్వం పొందాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. గురువారం మండలపరిధిలోని ఇంటూరులో అక్షయ ఎంటర్‌ప్రైజెస్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల్లోని 30 మంది మహిళలకు ఎమ్మెల్యే పాడి పశువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యవసాయ రంగం తరువాత పాడి పరిశ్రమ ప్రధాన ఆదాయ వనరు అని చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి ద్వారా వడ్డీ రుణాలు, అలాగే ఉన్నతి పథకం కింద వడ్డీ లేని రుణాలతో పాడి పశువులను అందిస్తున్నారన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ముందుకు వచ్చిన మహిళలందరికి ఈ పథకం ద్వారా పాడి పశువులు అందిస్తామన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఆర్థిక పరిపుష్టి సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి భానుగంగాధర్, నియోజకవర్గ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి, అక్షయ ఎంటర్‌ప్రైజెస్ యజమాని అత్తోట వేణు, టీడీపీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవీంద్రబాబు, దేవకుమార్, శరణుగిరి, డ్వాక్రా ఏరియా కో-ఆర్డినేటర్ రమేష్, కాట్రగడ్డ ప్రసాద్, వెనిగళ్ల సుబ్బయ్య, వేములపల్లి మహీనాథ్, బోరుగడ్డ శ్యామూల్, కొల్లూరు మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పటిష్ట చర్యలు

● కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, ఎరువుల లభ్యత, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఇతర ప్రాధాన్యం ఆరోగ్య అంశాలపై వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల నుంచి సమావేశానికి హాజరైన కలెక్టర్‌తో చీఫ్ సెక్రటరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎక్కడ గోనెసంచుల కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా వేగంగా ధాన్యం కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కలెక్టర్‌లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 'స్క్రబ్ టైఫస్'పై స్టాండర్డ్ గైడ్ లైన్స్ జారీ చేసినట్లు తెలిపారు. టెస్టింగ్‌కిట్‌లు అందుబాటులో ఉంచుతారన్నారు. వాటర్‌బోర్న్, వెక్టార్‌బోర్న్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు. చలికాలంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేసీ భావన వశిష్ట, డీఎంహెచ్‌వో ఎస్.విజయమ్మ, జిల్లా వ్యవసాయాధికారి అన్నపూర్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా పౌరసరఫరాల అధికారి జమీర్‌బాషా, డీఎం శ్రీలక్ష్మీ, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, కమిషనర్ జి.రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



శ్రీవీరాంజనేయ స్వామికి దర్శించుకున్న కలెక్టర్ వినోద్‌కుమార్, కుటుంబసభ్యులు

పొన్నూరుటౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో ఉన్న శ్రీవీరాంజనేయ స్వామిని గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన కలెక్టర్ వినోద్‌కుమార్‌కు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వీరాంజనేయ స్వామికి నిర్వహించిన నాగవళి దళార్చన పూజల్లో కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గద్దె వెంకట అమర్నాథ్ కలెక్టర్‌కు స్వామివారి శేష వస్త్రాలను అందజేసి సత్కరించారు. అర్చకులు తీర్థప్రసాదాలను వితరణ చేసి ఆశీర్వచనాలు ఇచ్చారు.

జాతీయ స్థాయి స్విమ్మింగ్‌లో కానిస్టేబుల్‌కు 15పతకాలు

● ఎస్పీ ఉమామహేశ్వర్ అభినందనలు



కానిస్టేబుల్‌కి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో బాపట్ల జిల్లాకు చెందిన కానిస్టేబుల్ 15మెడల్స్ సాధించాడు. జిల్లా పోలీసు కార్యాలయంలో పీజీఆర్ఎస్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి.నాగబ్రహ్మారెడ్డి హైదరాబాద్‌లోని గచ్చిబౌళి జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 21వ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని 400మీటర్ల ఫ్రీస్టయిల్ స్విమ్మింగ్‌ను 6.44 నిమిషాల్లో పూర్తి చేసి మెడల్స్ సాధించాడు. అదేవిధంగా గతంలో తెలంగాణ, కర్ణాటక, గుజరాత, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని 15మెడల్స్ సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపచేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో కానిస్టేబుల్ నాగబ్రహ్మారెడ్డిని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మెడల్‌తో సత్కరించి ప్రశంసపత్రాన్ని అందజేసి అభినందించారు. కానిస్టేబుల్ బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు క్రీడా పోటీల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

మాజీ సీఎం రోశయ్య రాజకీయ చాణక్యుడు



రవీంద్రభారతిలో రోశయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న తూనుగుంట్ల



వేమూరులో రోశయ్య విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

భట్టిప్రోలు(కొల్లూరు), డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాజకీయ చాణక్యుడిగా రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించిన చిరస్మరణీయుడిగా నిలిచారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతిని నిర్వహించి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయిబాబా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 15వ ముఖ్యమంత్రిగా 2009 నుంచి 2010 వరకు ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేశారన్నారు. నేటి సమాజానికి రోశయ్య రాజకీయ ప్రస్థానం ఆదర్శనీయమని కొనియాడారు.

● వేమూరు : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చిరస్మరణీయుడని ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకరరావు అన్నారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఆయన స్వగ్రామమైన వేమూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నంబూరు గాంధీ, తాళ్లూరు శ్రీనివాస్, గోనుగుంట్ల మురళీ, చల్లగుండ్ల నారాయణరావు, శంకర్, శ్రీనివాస్, గణేష్, కొమ్మూరి రమణ, బాదం వెంకటసుబ్బయ్య, నేరెళ్ల వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొని రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● కర్లపాలెం: స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, లలితబాబు, కొమ్మూరి మురళీకృష్ణ, తూనుగుంట్ల రామ్మోహనరావు, కూనం కృష్ణమూర్తి, అభ్యుదయ రైతు మోహిద్దీన్‌బేగ్, మాజీ ఉపసర్పంచ్ అజీముఖాన్, వెంకటసుబ్బారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంగీత సామ్రాజ్యంలో ఘంటసాల తనకు తానే సాటి

● సాహితీభారతి అధ్యక్షుడు నరసింహవర్మ



ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నరసింహవర్మ, ఆదంషఫీ



ఘంటసాల విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న వివేకానంద విగ్రహ సాధన కమిటీ సభ్యులు

బాపట, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): తెలుగు చలనచిత్ర సంగీత జగత్తులో ఘంటసాల తనకు తనకు తానే సాటి అని తన గానామృతంతో సంగీత అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని సాహితీభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. గురువారం ఘంటసాల జయంతిని బాపట్ల సాహితీభారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీభారతి కోశాధికారి ఆదంషఫి, ఉపాధ్యక్షుడు మర్రిమాల్యాద్రిరావు, సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్‌లు మాట్లాడుతూ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ తదితర బాషల్లో 10వేల పాటలకుపైగా గానం చేసి తెలుగు సినీసంగీత గగనంలో ఆచంద్రార్కంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామరాజు కాళీదాసు, సాహితిరభారతి కార్యదర్శి కస్తూరి శ్రీనివాసరావు, సాహితిభారతి సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ఎం.జాకబ్ తదితరులు ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

● భట్టిప్రోలు (కొల్లూరు): గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం భట్టిప్రోలు బౌద్ధ స్తూపం వద్ద మినీ ట్యాంకు బండ్‌పై ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి వివేకానంద విగ్రహ సాధన కమిటీ నిర్వాహకులు బండారు శ్రీనివాసరావు, సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్



ఐసీడీఎస్ పీడీ రాధామాధవికి వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని మిగిలిపోయిన మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి సెల్‌ఫోన్‌లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఈనెల 12వ తేదీన కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. 2023లో 42రోజులపాటు చారిత్రాత్మక సమ్మె ముగింపు సందర్భంగా వేతనాలు పెంచుతామని ప్రభుత్వం మినిట్స్ రూపంలో హామీ ఇచ్చిందన్నారు. అయితే ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కావున ఈనెల 12వ తేదీన కలెక్టరేట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఐసీడీఎస్ పీడీ రాధామాధవికి వినతిపత్రం అందజేశారు.

ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్ పి.రామప్రసాద్ తదితరులు

పిట్టలవానిపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భవనవారిపాలెం గ్రామసచివాలయం నందు ఉపాధి హామీ పథకం సంబంధించి 2024-2025 సంవత్సరంలో భాగంగా మంగళవారం సామాజిక తనిఖీల గ్రామసభను గ్రామసర్పంచ్ మోదుగుల శివనాగేశ్వరి నిర్వహించారు. కార్యక్రమానికి డీఆర్ పి.రామప్రసాద్ పాల్గొని సామాజిక తనిఖీలు నిర్వహించారు. 17వ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకం పనులు గురించి కూలీలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి వెంకటరెడ్డి, ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దత్తాత్రేయస్వామికి లక్షబిల్వార్చన



శ్రీదత్తాత్రేయ స్వామికి లక్షబిల్వార్చన చేస్తున్న పండితులు

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): బాపట్ల పట్టణం నడిబొడ్డున 109 సంవత్సరాలు క్రితం ఏర్పాటు చేసిన వేద, స్మార్త గురుకుల సంప్రదాయాలను ప్రతిష్ఠాత్మకంగా కొనసాగిస్తున్న శ్రీ శంకర విద్యాలయం వార్షిక వేడుకల్లో భాగంగా గురువారం శ్రీదత్తాత్రేయస్వామికి లక్షబిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. విద్యాలయకమిటీ సభ్యులు, గురువులు, విద్యార్థులు మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ప్రముఖ కళాకారిణి అచ్యుతాని నవ్యలక్ష్మీ శిరీష భక్తి సంగీత కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. భజనలు, కీర్తనలు దివ్యగానంతో భక్తి ప్రవచనం చేశారు.

అంబేద్కర్ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

రేపల్లె, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 6వ తేదీన పట్టణంలో ర్యాలీ, బౌద్ధ పూజా కార్యక్రమం నిర్వహిస్తారని కమిటీ నిర్వాహకులు దారం సాంబశివరావు, దోవ రమేష్‌రాంజీ తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల నుంచి బస్టాండ్ వద్ద అంబేద్కర్ భవనం నుంచి ర్యాలీ అనంతరం తాలూకా ఎదురు అంబేద్కర్ నందు బౌద్ధ పూజా కార్యక్రమం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ వీర్రాజు, శ్రీరఘుమల్లేపల్లిలు హజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘప్రతినిధులు బిక్షాలు, హనూక్, ఆర్.కోదండరామ్, కిషోర్, కె.రాజీవ్, సురేష్, విజయభాస్కర్, మోహీద్దీన్, ఎన్.కిషోర్, మణిలాల్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన దివ్యాంగుల నాయకుడు



మంగళగిరి క్యాంప్ కార్యాలయంలో పవన్‌కల్యాణ్‌తో మాట్లాడుతున్నఆదిశేషు

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జనసేనపార్టీ దివ్యాంగుల నాయకుడు గోగన ఆదిశేషు, మార్కాపురంనకు చెందిన శెట్టివారి రఘులు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు పెన్షన్ పెంచటం వల్ల ఆత్మస్థైర్యంతో ముందుకు వెళుతూ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని వారు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వారికి జ్ఞాపికలు అందజేశారు.

ప్రజా నిర్ణయంతోనే మాస్టర్ ప్లాన్ చేపట్టాలి

● అభ్యంతరాల స్వీకరణకు గడువు పెంచాలి
● బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రజా నిర్ణయంతోనే పట్టణ మాస్టర్ ప్లాన్ చేపట్టాలని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ విషయమై గురువారం ఆయన మాట్లాడుతూ నూతన మాస్టర్ ప్లాన్‌కు మరో నెలరోజులు గడువు పెంచటంతోపాటు ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దీనికి సంబంధించిన వినతిపత్రాన్ని తన అనుచరుల ద్వారా కమిషనర్ జి.రఘునాధరెడ్డికి అందజేశారు. భవిష్యత్తులో బాపట్ల ప్రాంత ప్రజలకు నిర్మాణ అనుమతులపై అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నంసతీష్ కోరారు. ప్రజలకు అవగాహన కల్పించి వారి నిర్ణయం మేరకే నూతన డ్రాఫ్ట్ తయారు చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ అభ్యంతరాల స్వీకరణ గడువు మరో 30 రోజులు పొడిగించి అన్ని వార్డుల్లో, సచివాలయాల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ కమిషనర్‌కు తెలిపారు.

మాస్టర్ ప్లాన్‌తో మోసపోయిన మాజీ సైనిక కుటుంబాలు

● సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు

బాపట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మాస్టర్ ప్లాన్ పేరుతో మాజీ సైనిక కుటుంబాలు మోసపోయాయని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. ఈ విషయమై గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణ పేరుతో రూపొందించిన మాస్టర్ ప్లాన్ వల్ల సైనికులు, మాజీ సైనికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే ఉమ్మడి జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ గుణశీల దృష్టికి తీసుకెళ్లి వివరించామన్నారు. బాపట్ల పట్టణంలోని నరాలశెట్టి వారిపాలెం కోర్టు ప్రాంతం నుంచి పెయింటర్స్ కాలనీ మధ్యలో మాస్టర్ ప్లాన్ వల్ల సైనికుల గృహాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున దీనిపై పునరాలోచన చేయాలని కమిషనర్ జి.రఘునాధరెడ్డి కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పుట్టా ఆదిశేషారెడ్డి, షేక్ మొయినుద్దీన్, సుంకర శేషగిరిరావు, రుక్మధరావు తదితరులున్నారు.

తీరప్రాంత అభివృద్ధికి కృషి : ఆర్డీవో రామలక్ష్మి



డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్

రేపల్లె, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): తీరప్రాంతంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడతామని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆర్డీవో రామలక్ష్మీ, డీడీవో పద్మలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించి సక్రమంగా అమలు చేసేందుకు డీడీ కార్యాలయం దోహదపడుతుందన్నారు. మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీకి రూ.30లక్షలు పైచిలుకుతోనే నిధులు వెచ్చించి రహదారులు, తాగునీటి సమస్యలు, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచటంతో పాటు ఆరోగ్యకేంద్రాల ద్వారా ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. డీడీ కార్యాలయం రేపల్లెలో ఏర్పాటు చేయటం తద్వారా అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరగా పూర్తయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సూర్యప్రకాశరావు, డీవైఈవో కేసనశెట్టి సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు, చైర్‌పర్సన్ కె.మంగా, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, అనగాని చిత్రపటాలకు పాలాభిషేకం

చెరుకుపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దివ్యాంగుల సంక్షేమానికి వరాలు ప్రకటించటంపై బాపట్ల పార్లమెంట్ దివ్యాంగుల అధ్యక్షుడు కొమ్మూరు రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణమూర్తి మా ట్లాడుతూ 3వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సంక్షేమకోసం రూ.15వేలు, రూ.10వేలు, 6వేల పెన్షన్లతో పాటు ఏడు రకాల వరాలు ప్రకటించినందుకు దివ్యాంగుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి నీలాజ్యోతిబాబు, నియోజకవర్గం అధ్యక్షుడు మందాల స్టాలిన్, టైలర్‌శ్రీను, రత్తయ్య, ఏడుకొండలు, సత్తిలింగం, సుధాకర్, రమేష్, రాఘవులు, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిని కలిసిన డిజిటల్ అసిస్టెంట్లు



జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి శ్రీలతను కలిసిన డిజిటల్ అసిస్టెంట్లు

కొల్లూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గ్రామ, వార్డు సచివాలయాల అధికారి శ్రీలతను డిజిటల్ అసిస్టెంట్లు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో, గ్రామ, వార్డు సచివాయాల పర్యవేక్షణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కోగంటి శ్రీలతను మండలంలోని పలు సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది కలుసుకుని పండ్లు అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతవరం సచివాలయ కార్యదర్శి ఉమామహేశ్వరరెడ్డి, డిజిటల్ అసిస్టెంట్లు బాబు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి సాయి మందిర వార్షికోత్సవాలు



వేమూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంపని షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఉన్న శ్రీషిరిడి సాయిబాబా మందిరం 40వ వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నారు. 1985లో ఫ్యాక్టరీ నిర్మాణం జరిగిన సందర్భంలో ఉద్యోగులు నివాస గృహాల ప్రాంగణంలో భక్తుల సహకారంతో మందిరం నిర్మాణం జరిపారు. షిరిడిలో సాయిబాబా విగ్రహ ప్రమాణాన్ని తీసుకుని దాదాపుగా అదే రూపంతో ఉన్న పాలరాతి విగ్రహాన్ని మందిరంలో స్థాపించారు. గత 40 సంవత్సరాల నుంచి మందిర ప్రతిష్ఠ జరిగిన రోజును ప్రధానంగా గుర్తించి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం గణపతి పూజతో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు.





ఆకట్టుకున్న ఆంధ్ర ఏకలవ్య

- కరతాళ నీరాజనం అందుకున్న 'ఆపరేషన్ సిందూర్'
- కేఎల్‌యూలో 2వ రోజు ఉద్భవ్ ఉత్సవం
- 22 పతకాలతో ప్రథమ స్థానంలో ఒడిశా
- 20 పతకాలతో ద్వితీయ స్థానంలో తెలంగాణ

తాడేపల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కేఎల్ యూనివ ర్సిటీలో ఉద్భవ్ - 2025 గిరిజన వేడుకల్లో భాగంగా కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6వ జాతీయ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీ సంప్రదాయ, సంస్కృతి కళా ఉత్సవంలో రెండవ రోజు గురువారం వివిధ రకాల పోటీలు నిర్వహించారు. 49 ఈవెం ట్లలో ఇప్పటి వరకు 29 ఈవెంట్లు పూర్తి కాగా 22 పతకాలతో ప్రథమ స్థానంలో ఒడిశా, 20 పతకాలతో రెండవ స్థానంలో తెలంగాణ నిలిచింది. 11 పతకాలు సాధించి 5వ స్థానంలో ఆతి థ్య ఆంధ్రప్రదేశ్ నిలిచింది. 16 పతకాలతో సిక్కిం 3వ స్థానం, 13 పతకాలతో ఉత్తరాఖండ్ 4వ స్థానం దక్కించుకున్నాయి. శాస్త్రీయ సంగీతం, ఆను కవిత్వ విభాగాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పసిడి పతకం దక్కింది. దేశభక్తి, గ్రూప్ సాంగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు 3వ స్థానం దక్కింది. గురువారం సీనియర్స్, జూనియర్స్ విభాగంలో గిరిజన పాట లు, సంస్కృత శ్లోకాలు, కవితా పఠనం, ఆంగ్ల పద్యాలు, క్విజ్, హిందీ, ఆంగ్లంలో వక్తృత్వం, దైవభక్తి గీతాలు, జానపద గేయాలు, సంగీత వాయి ద్యాల కచేరి, నృత్య నాటక, సంగీత, దృశ్య కళల ద్వారా సంప్రదాయ కథనాల వక్త పోటీలు, మిమిక్రీ, క్లాసికల్ సంగీత గాత్ర కచేరి నిర్వహించారు. శుక్రవారం 9 విభాగాలలో పోటీలను నిర్వహించి సాయం త్రానికి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు.

నేడు ముగింపు

ఉద్భవ్ 2025 కార్యక్రమం శుక్రవారం ముగి యనుంది. చివరి రోజున 9 విభాగాలలో పోటీలు జరగనున్నాయి. రీజినల్ ట్రైబల్ డ్యాన్స్, కర్ణాటక సంగీత గానం, జానపద సంగీతం, నాటిక, ఆర్కెస్ట్రా విభాగాలకు పోటీలు జరగనున్నాయి.

అలరించిన ఏకలవ్య, ఆపరేషన్ సిందూర్ నాటికలు

నాటిక ప్రదర్శనలలో ఆంధ్రప్రదేశ్ నుంచి లక్ష్య సాధనలో ఏకాగ్రత, గురుభక్తి ఎంత ప్రాముఖ్యత వహిస్తాయో తెలుపుతూ ఏకలవ్యుడు, ద్రోణాచార్యుడు, కథాంశంతో ఏపీ ఈఎంఆర్ఎస్ విద్యార్థుల ప్రదర్శన అహూతులను ఆకట్టుకుంది. పహల్గాం దాడిలో మరణించిన వారికి నివాళిగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూ ర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ ముర ళీ నాయక్ జీవిత చరిత్రను, పోరాట పటిమను నాటిక రూపంలో తెలంగాణ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడంతో ఆడి టోరియం మొత్తం కరతాళ ధ్వనులతో మారుమోగిపోయింది. మ హిళకు చదువు ఎంత ముఖ్యమన్నది జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే జీవితకథను నాటిక రూపంలో మహారాష్ట్ర విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. ఇలా..... ప్రతి రాష్ట్రం నుంచి విద్యార్థులు విభిన్న కోణాలలో ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి గౌతమి, నెస్ట్ సహాయ కార్యదర్శి బిపిన్ రాటూరి, రంపచోడవరం ఐటీడీఏ పీడీ స్మరణ్‌రాజ్, ఇతర గిరిజన సంక్షేమ శాఖ నెస్ట్ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.





పాటలు పాడుతున్న విద్యార్థినులు

సినీనటుడు బ్రహ్మానందంకు బొల్లిముంత పురస్కారం

తెనాలి అర్బన్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సినీ హాస్యనటుడు బ్రహ్మానందంకు బొల్లిముంత శివరామకృష్ణ జాతీయ స్థాయి జీవితకాల పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. అంతర్జాతీయ రంగస్థల కళాకారుడు, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణకు రంగస్థల విశిష్ట కళా పురస్కారం ప్రదానం చేస్తారు. గుంటూరు జిల్లా తెనాలిలో శని, ఆదివారాలలో బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు జరుగుతాయని ఫౌండేషన్ కన్వీనర్ చందు సుబ్బారావు గురువారం తెలిపారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగే ఈ ఉత్సవాలలో కూచిపూడి నాట్య కళాకారులు 500 మందితో ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్, ప్రజా సాహితీ సంపాదకుడు కొత్తపల్లి రఘుబాబు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఏఎన్‌యూ విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో ఐజీ త్రివిక్రమ్ వర్మ



ప్రతిజ్ఞ చేస్తున్న ఐజీ త్రివిక్రమ్ వర్మ తదితరులు

ఏఎన్‌యూ డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఐజీ త్రివిక్రమ్ వర్మ సూచించారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో గురువారం ఆర్ట్స్, సైన్స్, వ్యాయామ, ఫార్మసీ కళాశాలల ప్రథమ సంవత్సరం విద్యార్థుల పరిచయ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి ఐజీ త్రివిక్రమ్ వర్మ మాట్లాడుతూ గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు యువత వద్ద లభించినా.. లేక రవాణా చేసినా.. నాన్ బెయిలబుల్ కేసుల కిందకు వస్తుందని చెప్పారు. నార్కోటిక్ కో-ఆర్డినేషన్ సెంటర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం చేస్తుందని, యువత ఒక్కసారి మాదకద్రవ్యాల కేసులో చిక్కుకుంటే భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. సభకు అధ్యక్షత వహించిన వర్సిటీ తాత్కాలిక ఉపకుల పతి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ ర్యాగింగ్, మాదకద్రవ్యాల రహిత విశ్వవిద్యాల యంగా ఏఎన్‌యూ పేరుగాంచిందన్నారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం పెంచుకోవడంతో పాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని సూచించారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఉద్యోగ అవకాశాలు లభించే సర్టిఫికెట్ కోర్సులను చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించేం దుకు.. విశ్వవిద్యాలయం కృషి చేస్తుందన్నారు. ప్రపంచ దేశాల కంటే భారత్‌లో యువశక్తి అ ధికంగా ఉందని, ఈ యువ శక్తిని దేశం సద్వినియోగం చేసుకుంటే ప్రపంచ దేశాల కంటే భారత్ ఉన్నతమైనదిగా తయారవుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధకం ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో సైన్స్, వ్యాయామ, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య వీరయ్య, ఓఎస్డీ ఆచార్య రవికుమార్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వీవీఐటీ యూనివర్సిటీలో సందడి చేస్తున్న శంబాల చిత్ర బృందం

మంచి కథకోసం ఎదురు చూశా

సినీ నటుడు ఆది సాయికుమార్

వీవీఐటీయూలో శంబాల సందడి

పెదకాకాని, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నటుడు ఆది సాయి కుమార్, అర్చన అయ్యర్, స్వశిక ప్రధాన పాత్రల్లో.. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన థ్రిల్లర్ శంబాల చిత్ర బృందం వీవీఐ టీ యూనివర్సిటీలో గురువారం సందడి చేసింది. ఈ నెల 25న సినిమా విడుదల నేపథ్యంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా వ ర్సిటీ విద్యార్థులతో నటీనటులు ముచ్చటించారు. హీరో ఆది మాట్లాడుతూ ఈ చిత్రం ఆద్యంతం వినూత్నంగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. మంచి కథ కోసం చాలా సంవత్సరాలు ఎదురు చూశానని, ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్టెప్పులేసి.. సెల్ఫీలతో సందడి చేశారు. హీరోయిన్ అర్చన అయ్యర్, దర్శకుడు యుగంధర్, వర్సిటీ రిజిస్ట్రార్ వై.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

పీజీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

ఏఎన్‌యూ డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ కళాశాలల్లో ఏపీ పీజీ సెట్-2025 కౌన్సెలింగ్ అనంతరం కన్వీనర్ కోటా కింద ఎంఏ, ఎమ్మెస్సీ, ఎం.కామ్ తదితర కోర్సుల్లో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లకు ఉన్నత విద్యాశాఖ అనుమతిచ్చింది. ఈ మేరకు ఏపీ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ జీవో నంబరు 230ను గురువారం జారీ చేశారు. ఏపీ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి కన్వీనర్ కోటా కింద ఖాళీ సీట్ల భర్తీపై రాసిన లేఖను పరిశీలించిన అనంతరం స్పాట్ ప్రవేశాలకు అనుమతిచ్చామని ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

స్పీడ్.. యాక్సిస్ రోడ్డు పనులు

- ఫేజ్- 2లో కి.మీ. మేర సెంటర్ కారిడార్ రోడ్డు పూర్తి



సీడ్‌యాక్సిస్ రోడ్డులో మొదలైన తారురోడ్డు నిర్మాణం

- మంతెన ఆశ్రమం నుంచి సీఎం ఇంటి వరకు పొడిగింపు
- అనుసంధానంగా రెండు అప్రోచ్‌లు
- కుడి, ఎడమ కారిడార్లలో మౌలిక సదుపాయాలు

గుంటూరు, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి రహదారి వ్యవస్థలో అత్యంత ప్రధానమైన సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనుల్లో మరో ముందడుగు పడింది. ఇప్పటి వరకూ దొండపాడు నుంచి వెంకటపాలెంలోని మంతెన ఆశ్రమం వరకు ఉన్న రోడ్డును దాదాపు ఉండవల్లిలోని సీఎం ఇంటి వరకు విస్తరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీడ్ యాక్సిస్ రోడ్డు ఫేజ్-2 పనులు మొదలైన ఆరు నెలల్లో వేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సీడ్ యాక్సిస్ రోడ్డుకు సంబంధించి సెంటర్ కారిడార్‌లోని 3 లేన్ల రోడ్డుకు సంబంధించి కిలోమీటరు మేర తారు రోడ్డు పనులు జరుగుతున్నాయి.

● మూడు దశల్లో రోడ్డు నిర్మాణం

రాజధాని అమరావతిలోని దొండపాడు నుంచి తాడేపల్లిలోని ఎన్‌హెచ్ 16 వరకు సీడ్ యాక్సిస్ రోడ్డును మూడు దశల్లో నిర్మిస్తున్నారు. తొలి దశలో ఫేజ్- 1 కింద దొండపాడు నుంచి వెంకటపాలెంలోని మంతెన సత్యనారాయణ పకృతి ఆశ్రమం వరకు 14.350 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం జరిగింది. మూడు కారిడార్లుగా 9 లేన్లలో 2019కి ముందే ఈ రోడ్డును నిర్మించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఫేజ్-2 కింద మంతెన సత్యనారాయణ ఆశ్రమం నుంచి ఉండవల్లి లోని కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం వెనుక భాగం వరకు 4 కి.మీ. మేర రోడ్డును విస్తరించనున్నారు. ఫేజ్-3 కింద అక్కడి నుంచి తాడేపల్లిలోని కనకదుర్గమ్మ వారధి వరకు రోడ్డును విస్తరిస్తారు. అయితే 2019కి ముందే ఫేజ్- 1 పనులు పూర్తయ్యాయి. పెనుమాక, ఉండవల్లి గ్రామాలకు చెందిన పలు వురు రైతులు అప్పట్లో భూ సమీకరణ కింద భూములిచ్చేందుకు నిరాకరించడంతో రోడ్డు నిర్మాణం అక్కడితో ఆగిపోయింది. తాజాగా ఆ పనులు గాడిన పడ్డాయి. భూ సమీకరణకు రైతులు ముందుకు రావడంతో పనుల్లో వేగం పెరిగింది. కేవలం ఆరు నెలల వ్యవధిలో మెర క వేసి, వివిధ దశల్లో రోడ్డును నిర్మించి గురు వారం తారు వేస్తున్నారు. తొలిరోజు 160మీ. మేర సెంట్రల్ కారిడార్‌లోని 3 లేన్ల రోడ్డుకు తారు వేశారు. శుక్ర, శనివారాల్లో మిగిలిన రోడ్డును పూర్తిచేయనున్నారు. కాగా ఒక చోట 80 మీటర్ల మేర భూమి రాకపోవడంతో అక్కడ బీటీ రోడ్డుతో సరిపుచ్చుతున్నారు. కాగా దీనికి సంబంధించి పూలింగ్ ప్రక్రియ కూడా పూర్తయిందని, త్వరలో ఆ పని కూడా పూర్తవుతుందని సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు చెబుతున్నారు. ఈ రోడ్డును కలిపేందుకు.. సీఎం ఇంటి వెనుక భాగంలో కరకట్ట నుంచి ఒక అప్రోచ్ రోడ్డు, ఉండవల్లి నుంచి కరకట్ట వచ్చే రోడ్డు నుంచి మరో అప్రోచ్ రోడ్డు నిర్మిస్తున్నారు.



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

● మౌలిక సదుపాయాలు

సీడ్ యాక్సిస్ రోడ్డులోని కుడి, ఎడమ కారిడార్లలో మౌలిక సదుపాయాల కల్పన పనులు జరుగుతున్నాయి. ఈ రెండు కారిడార్లలో మురుగునీటి డ్రెయిన్, వరద నీటి డ్రెయిన్, మంచినీటి పైపులైను, భూగర్భ విద్యుత్, కమ్యూనికేషన్ లైన్లు, యుటిలిటీ డక్టుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందువల్ల అక్కడ బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఏడీసీ చేపట్టింది.

కూలీల కొరత

- రోజు రోజుకు భారంగా సేద్యం
- కూలీలు
- 40, 50 ఏళ్లు పైబడిన వారే
- ఉపాధి పథకం అనుసంధానంతో సమస్య పరిష్కారం

నరసరావుపేట రూరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కూలీల కొరత పెరుగుతోంది. దీంతో అధిక శాతం రైతులు తమ భూములను కౌలుకు ఇచ్చేస్తున్నారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు.. రైతులు కూలీల ఇళ్లకు ఆటోలు, ట్రాక్టర్లు పంపించడం.. పని ప్రదేశంలో మినరల్ వాటర్, శీతల పానీయాలు అందించడం విశేషం.



నరసరావుపేట మండలం పాలపాడులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్‌ఫోటో)

కాంట్రాక్ట్ పనులు

రోజువారీ కూలీ విధానానికి కాలం చెల్లింది. ఇప్పుడంతా కాంట్రాక్టు పద్ధతి నడుస్తోంది. వ్యవసాయానికి డిమాండ్‌ను బట్టి కూలీ రేట్లు వచ్చేశాయి. విత్తనాలు నాటడం దగ్గర నుంచి కోతల వరకు అన్ని పనులకు కాంట్రాక్టు విధానమే. వ్యవసాయ పనులు త్వరగా చేయించుకోవాలనే ఆత్రుతతో రైతుల మధ్యే పోటీ నెలకొని కూలీల రేట్లు పెంచేస్తున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగిపోయి నష్టాల పాలవుతున్నారు.

ఉపాధికి పట్టణాల బాట

గ్రామాల్లో చదువుకున్న యువత ఉపాధి అవకాశాల కోసం పట్టణాలకు వెళుతున్నారు. కూలి పనులు చేసుకునే వారు సైతం ఉపాధి అవకాశాల కోసం పట్టణాల బాటపడుతు న్నారు. ప్రస్తుతం గ్రామాల్లో 40, 50 ఏళ్లు పైబడిన వారే వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు.

ఉపాధి పథకానికి అనుసంధానం చేయాలి

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం వల్ల కూలీల కొరతకు కొంత పరిష్కారం దొరుకుతుందని రైతు సంఘాల నాయకులు అభిప్రాయ పడుతున్నారు. నాట్లు, కోతలు, మొక్కజొన్న కండెలు విరిచేటప్పుడు, మిర్చి కోతలకు రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం.

ప్రభుత్వాలు మేల్కోవాలి

కూలీలు దొరక్క నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కూలీల కొరతతో సాగు కొనసాగడం కష్టం. పరిష్కారానికి ప్రభుత్వాలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

-అల్లూరి కోటేశ్వరరావు, రైతు, ఇసప్పాలెం.

వంటగదికి ఊరట!

- దిగొచ్చిన కూరగాయల ధరలు

గుంటూరు, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మొన్నటి వరకు ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు ప్ర స్తుతం దిగొచ్చాయి. కొన్ని రోజులు హడలెత్తించిన ధరలు సాధారణ స్థితికి చేరుకోవటంతో సామన్య ప్రజలకు ఊరట కలిగినట్లయింది. పంట దిగుబడి పెరగడం, మార్కెట్‌కు పెద్ద ఎత్తున కూరగాయల ఉత్పత్తులు రావడంతో ధరలు దిగొచ్చాయి. మొన్నటి వరకు టమోటా కేజీ రూ.80 విక్రయించగా ప్రస్తుతం రూ.40కు చేరుకుంది. సన్నరకమైతే రూ.30కే విక్రయిస్తున్నారు. ఇక క్యారెట్ కేజీ రూ.100 పైనే విక్రయించారు. ప్రస్తుతం రూ.80 చెబుతున్నారు. ఇక దొండ కాయ ఒక దశలో రూ.80కు విక్రయించగా ప్రస్తుతం ధర సగానికి పడిపోయింది. ఇక బెండకాయలు కూడా గతంలో కేజీ రూ.60లకు విక్రయించగా ప్రస్తుతం రూ.40 వరకు అమ్ముతున్నారు. వంకాయ కేజీ ధర రూ.80 నుంచి రూ. 30కి పడిపోయింది. తాజాగా తగ్గిన కూరగాయల ధరలతో వంట ఖర్చు.. సామాన్యలకు కొంత తగ్గి.. ఆర్థిక భారం తప్పనుంది.



బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు



గాయపడిన గిరి

సింగరాయకొండ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సింగరాయకొండ నుంచి కందుకూరు వెళ్తున్న పల్లెవెలుగు ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటన స్థానిక బాలియోగినగర్ కూడలిలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ చాకిచర్లపట్టపుపాలెంకు చెందిన సున్నపు గిరి కందుకూరు నుంచి సింగరాయకొండ వస్తున్న క్రమంలో బాలయోగినగర్ కూడలి వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో బస్సు ముందు టైరుకింద బైక్ పడింది. దీంతో గిరి ఎడమకాలుకి తీవ్రగాయమైంది. క్షతగాత్రుడిని 108 వాహనం ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

లారీ ఢీకొని వృద్ధుడు దుర్మరణం

నాగులుప్పలపాడు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన ఉప్పుగుండూరులోని రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బాపట్ల జిల్లా చిన్నగంజాం గ్రామానికి చెందిన ఉప్పుగుండూరు వెంకటేశ్వర్లు (65) గతకొంత కాలం నుంచి ఉప్పుగుండూరు గ్రామంలోని సుబ్బయ్య హోటల్ ఎదురుగా జాతీయ రహదారి పక్కనున్న బస్‌షెల్టర్‌లో ఉంటున్నాడు. గురువారం తెల్లవారుజామున రోడ్డు దాటుతున్న వెంకటేశ్వర్లును లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

రూ. 20 ఇస్తే.. పాస్

(5వ పేజీ తరువాయి)

వివరాలు నిర్ధారించకపోతే సీసీఐ కేంద్రంలోకి ప్రవేశించే అవకాశం ఉండదు. రైతుల ఇటువంటి అవసరాన్ని ఆధారం చేసుకొని క్వింటాల్‌కు రూ. 20 ఇస్తేకానీ, పత్తి లోడ్‌ను పాస్ చెయ్యమని సిబ్బంది తెగేసి చెబుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వే బ్రిడ్జి బరువు ఆధారంగా నగదు ముందే వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన ప్రతి రైతు కనీసం రూ. 200 నుంచి రూ.400 వరకు చెల్లించి లోపలికి వెళ్లాల్సి వస్తుందని అంటున్నారు. గతంలో కూడా ఇదే వ్యవహారంపై దుమారం రేగింది. మార్కెటింగ్ సిబ్బంది చేస్తున్న వసూళ్ల దందాపై ఒక వ్యక్తి రాష్ట్ర మార్కెటింగ్ కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు. ప్రతి సంవత్సరం ఈ విధానంలో భారీ మొత్తంలో వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

రూ. 20 అంటే సామాన్యం కాదు

సీసీఐ కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి క్వింటాల్ పత్తికి రూ. 20 వసూలు చేస్తున్నారన్నది చిన్న విషయంగా తోచినా.. సీజన్ మొత్తంలో అది పెద్ద మొత్తం గానే కనిపిస్తుంది. ఉదాహరణకు గతేడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 9.50 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. అప్పుడు కూడా క్వింటాల్‌కు రూ. 20 వసూలు చేసినట్లు పలువురు మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ లెక్కన గత ఏడాది సుమారుగా రూ. 1.90 కోట్లు వసూలు చేసినట్లు స్పష్టం అవుతుంది. ఇలా వసూలు చేసే సొమ్ము ఆ శాఖ లోని కీలకమైన వారి వద్దకు చేరుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. అందువల్ల ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అవి బుట్టదాఖలు అన్నట్లుగానే ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సమాజానికి ఉపయోగపడేలా యువత ఆలోచనలు ఉండాలి

కలెక్టర్ రాజాబాబు



విద్యార్థుల ఆవిష్కరణలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నేటి యువత ఆలోచనలు, మేధో సంపత్తి సమాజంలో నెలకొన్న సమస్యలకు పరిష్కార దిశగా ఉండటంతో పాటు మేలు చేకూర్చేలా ఉండాలని కలెక్టర్ పీ రాజాబాబు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశపు హాలులో గురువారం ట్రిపుల్‌ఐటి, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఐడియా టు ఇంపాక్ట్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ముందుగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు నమూనాలను కలెక్టర్ తిలకించడంతో పాటు ప్రాజెక్టు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ యువత వినూత్న ఆలోచనలు, మేధో సంపత్తిని, ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించేందుకు జిల్లాలో ఐడియా టు ఇంపాక్ట్ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. పలువురు విద్యార్థులు స్వీయ నియంత్రణతో నీటిట్యాంకు నింపే వ్యవస్థ, స్మార్ట్ నీటి భద్రత, వ్యాధి హెచ్చరిక వ్యవస్థ, టచ్‌లెస్ స్మార్ట్ డస్ట్‌బిన్, వాయిస్ నియంత్రిత వీల్ చైర్, రియల్ టైమ్ లోకేషన్, అత్యవసర హెచ్చరికలతో కూడిన కాంపాక్ట్, మహిళా భద్రత పరికరం లాంటి నమూనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త అనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకుపోతున్నారని, వారి ఆలోచనలకు అనుగుణంగా యువత కూడా నడుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డీవీఆర్ మూర్తి, సెట్ప్ సీఈవో శ్రీమన్నారాయణ, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి రవితేజ, విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



గోకులం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పశుగణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తూ పాడి రైతులకు చేయూత అందిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. మండల పరిధిలోని తాళ్లూరు గ్రామంలో గురువారం గోకులం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 6 కోట్ల 28 లక్షల రూపాయల వ్యయంతో 314 గోకులం షెడ్ల ఏర్పాటుకు రైతులకు సబ్సిడీపై రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు పాడి పరిశ్రమ ద్వారా ఆర్థిక పురోగతి చెందాలనే సంకల్పంతో ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధిహామీ పథకం కార్యాలయంలో పాడి రైతులు తమ పేర్లను నమోదు చేసుకుని రుణాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసలురెడ్డి, ముచ్చుమూరి చెంచిరెడ్డి, బాలు ఓబులురెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, నారపరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు అధికారులు సహకరించాలి

నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు సత్వర సుపరిపాలనే లక్ష్యంగా తాను చేస్తున్న కృషికి ప్రభుత్వాధికారులు సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కోరారు. ఇటీవల ఉపాధి హామీ పథకం కార్యాలయాన్ని ఆధునికీకరించి డీఎల్‌డీవో కార్యాలయంగా రూపుదిద్దారు. గురువారం ఆయా కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికారు. డీఎల్‌డీవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ జయలక్ష్మి, ఎంపీడీవో అబ్దుల్ ఖాదర్, జడ్పీటీసీ సభ్యుడు కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం పాల్గొన్నారు.

మార్కాపురం అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

విమర్శలు చేసేవారికి ప్రజలే బుద్ధిచెబుతారు

ఎమ్మెల్యే నారాయణరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం అభివృద్ధిని ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక 27వ వార్డులోని దత్తసాయి గుడి వద్ద గురువారం రాత్రి మార్కాపురం జిల్లాకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ జిల్లా ప్రకటనతో మార్కాపురం స్వరూపం పూర్తిస్థాయిలో మారిపోనుందని అన్నారు. ఇక్కడికి పలు ప్రతిష్ఠాత్మక సంస్థలు రానున్నాయన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయన్నారు. ఒకప్పుడు మార్కాపురం స్థాయిలోదే ఒంగోలు అన్నారు. కానీ, జిల్లా ఏర్పాటు అయిన తర్వాత ఒంగోలు స్వరూపం మారిపోయిందన్నారు. ఇప్పటికే పలు వైద్యశాలలు, విద్యాసంస్థలు మార్కాపురం వచ్చేందుకు భూములు కూడా కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం ఇష్టంలేని ప్రతిపక్ష వైసీపీ నాయకులు అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారన్నారు. వచ్చే సంవత్సరం వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే మార్కాపురం జిల్లా సుభిక్షంగా మారుతుందన్నారు. అభివృద్ధిని చేసేవాళ్లు ఎవరో, అడ్డుకునేది ఎవరో ప్రజలు గమనిస్తున్నారన్నారు. వారే భవిష్యత్తులో ప్రతిపక్షానికి సరైన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీంఖాన్, కౌన్సిలర్లు కశెట్టి నగేష్, చిన్న షెక్షావలి, టీడీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు దొడ్డా దర్గేష్‌రెడ్డి, యలమంద తదితరులు పాల్గొన్నారు.

పవర్ ఆఫ్ అటార్నీ తీసుకొని మోసం

ఒంగోలుకు పిలిచించి పెద్దిరెడ్డి దౌర్జన్యం



మాట్లాడుతున్న మహిళలు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం టీడీపీ నాయకుడు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి పవర్ ఆఫ్ అటార్నీ తీసుకొని తమను మోసం చేశాడని నెల్లూరుకు చెందిన మహిళలు మంచికలపాటి అనిత, కడప కామేశ్వరిలు ఆరోపించారు. తమను ఒంగోలుకు పిలిచించి దాడి చేశారన్నారు. స్థానిక ఎన్‌జీఓ భవన్‌లో గురువారం వారు మాట్లాడారు. పేర్నమిట్ట సర్వే నెంబరు 148/1లో తమకు హక్కు లేని 1.04 ఎకరాల భూమికి సంబంధించి తమను ప్రలోభపెట్టి సూర్యప్రకాష్‌రెడ్డి పవర్ ఆఫ్ అటార్నీ తీసుకున్నారన్నారు. ఒంగోలు రిజిస్ట్రార్ ఆఫీసులో ఈ డాక్యుమెంట్ కింద మరో డాక్యుమెంట్ పెట్టి తమ సంతకాలు తీసుకున్నారని చెప్పారు. తమ ఇద్దరి కుమార్తెలకు చేరో కోటి రూపాయల చొప్పున డబ్బులు ఇస్తానని చెప్పి తమ పెద్ద కుమార్తె పెళ్లికి కూడా డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. 148/1లో తమకు హక్కు లేకపోయినా తాను అధికారపార్టీ నాయకుడినని, అప్పటి ముఖ్యమంత్రి జగన్‌కు బంధువునని బెదిరించి 2021లో మూడు లక్షల రూపాయలు ఇచ్చి పవర్ ఆఫ్ అటార్నీ తీసుకున్నాడన్నాడని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యుడైన సూర్యప్రకాష్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



రైలులో గంజాయి పట్టుకున్న ఈగల్ టీమ్

పూరీ ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి పట్టివేత

6.5 కిలోలు స్వాధీనం

చెన్నైకు చెందిన వ్యక్తి అరెస్టు

ఒంగోలు క్రైం, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి) : పూరీ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు నిర్వహించి 6.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని చెన్నైకి చెందిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఈగల్ టీమ్ సీఐ సుధాకర్ చెప్పారు. గురువారం ఈగల్ టీమ్, రైల్వే పోలీసులు కలిసి రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. గంజాయి ఉన్న బ్యాగ్‌ను గుర్తించి అందుకు సబంధించి చెన్నైలోని కరూర్ జిల్లాకు చెందిన పి.రమేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణ నిమిత్తం గంజాయితోపాటు నిందితుడు రమేష్‌ను రైల్వే పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు. తనిఖీలలో ఎస్సైలు చెంచయ్య, సుదర్శన్, శివరామయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

చేకూరపాడు పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు



ఎంపీడీవో రవికుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్ రమేష్‌బాబు

నాగులుప్పలపాడు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల నగదులో కోత విధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ లేకుండా రశీదులు ఇచ్చి ఇంటిపన్నులకు జమచేసిన పంచాయతీ కార్యదర్శి సీహెచ్.పద్మావతిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని చేకూరపాడు సర్పంచ్ కొమ్మినేని రమేష్‌బాబు కోరారు. ఈమేరకు గురువారం స్థానిక ఎంపీడీవో తేళ్ల రవి కుమార్, జిల్లా ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి పన్నులను స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా డిజిటల్ లావాదేవీలు చేయాలని ఆదేశించిందని, కానీ తమ పంచాయతీ కార్యదర్శి అందుకు విరుద్ధంగా ప్రవర్తించారని చెప్పారు. పింఛన్ల పంపిణీ సమయంలో పలువురు లబ్ధిదారులకు నగదు పూర్తిగా అందించకుండా ఇంటిపన్నులకు నగదు జమ చేసుకొంటున్నట్లుగా చెబుతూ ఎలాంటి రశీదులు ఇవ్వలేదన్నారు. గతంలోనూ కార్యదర్శి పద్మావతి తీరుపై మండల సర్వసభ్య సమావేశంలో పన్నుల వసూలులో ప్రశ్నించానని, మరోమారు నిబంధనలు పాటించకుండా ఇంటిపన్నులు వసూలు చేయడం, పాలకవర్గ సమావేశాలు సైతం నిర్వహించకుండా గ్రామాభివృద్ధిని గాలికివదిలేసి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కేసుల రాజీకి జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయుక్తం



మాట్లాడుతున్న న్యాయాధికారులు కిషోర్‌కుమార్, బాలాజీలు

మార్కాపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో కేసులను రాజీ చేసుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయుక్తమని మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ న్యాయాధికారి జె.కిషోర్‌కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎం.బాలాజీలు అన్నారు. స్థానిక కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం జాతీయ లోక్ అదాలత్‌పై పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు కక్షలు వీడి సామరస్యపూర్వకంగా వారి కేసులను రాజీ చేసుకునేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పల్లె సీమల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ ఎంతో విలువైన సమయాన్ని వృథా చేసుకున్నవారవుతారన్నారు. అంతేకాక కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయంలో జిల్లా కార్యదర్శి తనిఖీ

చినగంజాం, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): శాఖా గ్రంథాలయం చినగంజాంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శివారెడ్డి గురువారం వార్షిక తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయంలోని పుస్తక ర్యాకులను, రికార్డులను పరిశీలించారు. ర్యాకులలో ఏర్పాటు చేసిన పుస్తకాలు డ్యూయి దశాంశ వర్గీకరణలో ఉండడాన్ని ఆయన చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య పెంచాలని అన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి ఆయన పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ గ్రంథపాలకులు ఎ.మోహనలక్ష్మినరసింహాచార్యులు, పాఠకులు పాల్గొన్నారు.

అవీఇవీ

నేడు మంత్రుల పర్యటన

సంతమాగులూరు, డిసెంబరు4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన సంతమాగులూరులో సుమారు రూ.2 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం భవనాలను శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు ప్రారంభించనున్నారు. ఉదయం 10:30 గంటలకు 1.66 కోట్ల రూపాయలతో నిర్మించిన సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం, 11:30 గంటలకు రూ.46 లక్షలతో నిర్మించిన గ్రామసచివాలయ భవనాన్ని మంత్రులు సత్యకుమార్‌యాదవ్, రవికుమార్ లు ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సంతమాగులూరులోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయనున్నారు.

ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో గురుశంకర్

పెద్దారవీడు, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోని మొదటి రెండు శాతం శాస్త్రవేత్తల జాబితాలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ కె.గురుశంకర్‌కు స్థానం లభించింది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ విడుదల చేసిన సంయుక్త గ్లోబల్ ర్యాంకింగ్‌లో కిట్స్‌లో హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గురుశంకర్ ప్రపంచంలోని టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో స్థానం దక్కించుకున్నారు. రసాయన శాస్త్రంలో ఇనార్గానిక్ అండ్ న్యూక్లియర్ కెమిస్ట్రీ రంగాల్లో గురుశంకర్ చేసిన పరిశోధనల ప్రభావం, హెచ్ ఇండెక్స్ , ఉపరంగ ర్యాంకులు వంటి అంతర్జాతీయ మెట్రిక్స్ ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. డాక్టర్ గురుశంకర్‌ను కళాశాల కార్యదర్శి అన్నా కృష్ణచైతన్య, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

కార్మిక సంఘాల మహాసభలు జయప్రదం చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

వేటపాలెం(చీరాల), డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గుంటూరులో ఈ నెల 8, 9 తేదీలలో నిర్వహించనున్న ఏఐఎఫ్‌టీయూ(న్యూ) అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ప్రతినిధులు కోరారు. గురువారం వేటపాలెం మండలం ఆనుమల్లిపేటలో అందుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్‌లతో కాలరాస్తున్నట్లు చెప్పారు. కార్మికుల శ్రమ దోపిడి ఎంతమాత్రం సబబు కాదని ఈక్రమంలో తలపెట్టిన సభలను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, పింజల భూషణం, సుబ్రహ్మణ్యం, రంగనాథ్, రమేష్, ధవళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో రోశయ్యకు అత్యున్నత స్థానం

● ఘనంగా మాజీ గవర్నర్‌ను ఘన నివాళి



రోశయ్య విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న మహేంద్రనాథ్

చీరాల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : చీరాల ప్రజల హృదయాల్లో మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యకు అత్యున్నత స్థానం ఉందని, ఆయన సమర్థవంతమైన నాయకులని నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఘనంగా రోశయ్య వర్థంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏంజీసీ మార్కెట్ వద్దగల ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావుతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చీరాలకు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ఆర్థిక శాఖామంత్రిగా పనిచేయడంతో పాటు తమిళనాడు గవర్నర్‌గా అందరి మన్ననలు పొందినట్లు వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సురేష్, నాగేంద్రమణి పలువురు నాయకులు కార్యకర్తలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

అన్నదానానికి బియ్యం అందజేత

అద్దంకిటౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): అద్దంకిలోని ప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సేవాస్ఫూర్తి కమిటీ తరపున అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమానికి బియ్యంను గురువారం అందజేశారు. శింగరకొండలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ట్రెజరర్‌గా పని చేస్తున్న తమ బ్యాచ్ మిత్రుడు శ్రీరామ్ రామలింగేశ్వరరావు అభ్యర్థన మేరకు అయ్యప్ప గుడిలోని స్వాముల అన్నదానానికి 25 కేజీల 11 బస్తాలను గుడికి అందజేశారు. గత 10 ఏళ్ల నుండి పూర్వ విద్యార్థులు, మిత్రుల సాయం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని కమిటి ప్రధాన కార్యదర్శి జ్యోతి రమేష్‌బాబు తెలిపారు. దీనిలో భాగంగానే మిత్రులు కుమ్మరపల్లి రామసుబ్బారావు, గార్లపాటి మురళీకృష్ణ, కమిటి అధ్యక్షుడు దామా వెంకటేశ్వర్లు, మోహన్న వర్మ, ఉపాధ్యాక్షుడు నేరేళ్ల శ్రీనివాసరావు, సైదులుల ఆర్థిక సహకారంతో అయ్యప్ప స్వాముల అన్నదానానికి బియ్యంను అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గోరంట్ల నరహరి, బెల్లం రాజేష్, బత్తుల పురుషోత్తం పాల్గొన్నారు.

దివ్యాంగులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి



దివ్యాంగులకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎంలు

చినగంజాం, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులను ప్రేమతో ఆదరిస్తూ వారిలోని నైపుణ్యాలను బయటకు తీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంఈవో-1 బి.అజయ్‌బాబు, చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్.ఎం కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. చినగంజాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, తల్లిదండ్రులు మధ్య కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమగ్ర శిక్ష ద్వారా ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను, వాటి ద్వారా అందించే సౌకర్యాలు, సదుపాయాలు, అలవెన్సులు, ఉపకరణాలు తదితర వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు ఎంఈవో, హెచ్‌ఎంలు బహుమతులు అందజేశారు. దాతలు టి.ముసలయ్య, గోవిందస్వామిలు విద్యార్థులకు టీఎల్‌ఎం మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. ఎం.వెంకటేశరరావు, భవిత కేంద్రం ఐఈఆర్‌పీఎస్‌లు టి.బాలకృష్ణ, డి.నాగార్జున, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఎం.కోటిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

అనుమతుల్లేని హోర్డింగ్‌లకు చెక్

● నూతన మార్గదర్శకాలు అందజేసిన అధికారులు

చీరాల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో అనుమతుల్లేని వ్యాపార, వాణిజ్య సముదాయాల హోర్డింగ్‌లకు ఇక చెక్ పడనుంది. ప్రచారాల హోర్డింగ్‌లకు సంబంధించి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు నూతన మార్గదర్శకాలను జారీ చేశాయి. ఈక్రమంలో ఇకపై పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కచ్చితంగా అనుమతులు పొందాల్సిందిగా హెచ్చరిస్తున్నారు. ఏజెన్సీలు అనుమతులు ధిక్కరిస్తే రూ.50 వేలు అపరాధ రుసుము విధించేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. సాధారణంగా ఏటా మార్చిలో ఏడాది పాటు ఆయా ఏజెన్సీల ద్వారా హోర్డింగ్‌ల నిర్వహణ చేపడతారు. అయితే కొంతమంది వ్యక్తులు నిబంధనలు గాలికి వదిలి ఇబ్బడిముబ్బడిగా నిర్వహణ సాగిస్తుంటారు. అయితే ప్రభుత్వం తీసుకున్న నూతన విధానాలతో చాలావరకు అన్యాక్రాంతం జరిగే వీలు లేకుండా చెక్ పడనుంది. చీరాల పట్టణంలో ఇప్పటివరకు ఏజెన్సీల ద్వారా 76 హోర్డింగ్‌లు ఉన్నాయి.వాటిల్లో 25 నివాసాలపైన, 51 రహదారుల వెంబడి ఉన్నాయి. ఇవన్నీ ప్రస్తుతం అనుమతుల పరిధిలోనే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న నూతన విధానాలతో కొంతవరకు ప్రభుత్వానికి ఆదాయంచేకూరే అవకాశం కూడా ఉంది.

నేటి నుంచి అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు



వివరాలను తెలియజేస్తున్న కళాశాల పీడీ సుశీలమ్మ

అద్దంకిటౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా అనుబంధ ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం క్రీడల యాజమాన్యం ఈ నెల 5, 6వ తేదీలల్లో అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుశీలమ్మ తెలిపారు. గురువారం పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. పోటీలకు చైర్మన్‌గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. మోహనరావు వ్యహరిస్తారన్నారు. ఈ పోటీలలో వి శ్వ విద్యాలయం అనుబంధ కళాశాలల బృందాలు పాల్గొంటాయన్నారు. గెలుపొందిన మొదటి మూడు టీంలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందిస్తారన్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన అన్ని టీమ్‌లలోని క్రీడాకారులను ఎంపిక చేసి యూనివర్శిటీ టీంను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీలలో కాకినాడలో జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు పంపించనున్నట్లు ఆమె తెలిపారు. పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు కళాశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయా కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , సిబ్బంది పాల్గొన్నారు

అద్దంకి డీఎంగా రామ్మోహనరావు బాధ్యతలు


బెల్లం రామ్మోహనరావు

అద్దంకి, డిసెంబరు4 (ఆంధ్రజ్యోతి): అద్దంకి ఆర్టీసీ డిపోమేనేజర్‌గా బెల్లం రామ్మోహనరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొరిశపాడు మండలం తిమ్మనపాలేనికి చెందిన రామ్మోహనరావు రెండుసార్లు అద్దంకి డిపో మేనేజర్‌గా పని చేశారు. రెండు నెలల క్రితం పుట్టపర్తి డిపోకు బదిలీ అయ్యారు. వచ్చే ఏడాది ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో రామ్మోహనరావు మరలా అద్దంకి డీఎంగా వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్త్రీశక్తి పథకం మరింత గా వినియోగించుకునేందుకు గ్రామీణ బస్ సర్వీసులు పెంచనునట్లు తెలిపారు. కార్మికులు, సిబ్బంది సహకారంతో అద్దంకి డిపోను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు వివరించారు.

ముందు జాగ్రత్తలతో రోగాల నియంత్రణ


వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యాధికారులు, అధికారులు

అద్దంకిటౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటిని ఎదుర్కోవచ్చని యూపిహెచ్‌సీ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎం.హేమమాధురి సూచించారు. గురువారం కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్-11 విభాగం ఆధ్వర్యంలో శింగరకొండపాలెంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి డాక్టర్ హేమ మాధురి, మోదేపల్లి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జగదీష్, సీహెచ్‌సీ దంతవైద్యులు డాక్టర్ జి.నర్సిలు హాజరై రోగులను పరీక్షించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు తగుచర్యలు తీసుకోవడంతో పాటు తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులకు మందులను పంపిణీ చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు క్యాంప్‌లో ప్రజలకు సహాయ సహకారాలు అందించారు. కార్యక్ర మంలో ఎన్‌ఎస్‌ఎస్ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్. షర్మిలారాణి, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజశేఖర్, అధ్యాపకులు వేటి ప్రసాద్, వి. రామకృష్ణ పాల్గొని పర్యవేక్షించారు.

బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన


సూచనలు చేస్తున్న జీసీడీవో చారులత

బల్లికురవ, డిసెంబరు4 (ఆంధ్రజ్యోతి): చిన్న వయస్సులోనే బాలికలకు బాల్య వివాహాలు చేయకుండా తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం చేసేలా అన్ని ఏర్పాట్లు చేశామని సమగ్ర శిక్ష జీసీడీవో చారులత తెలిపారు. గురువారం బల్లికురవలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జీసీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె ఉపాధ్యాయులతో మాట్లాడారు. శుక్రవారం జరిగే మెగా పేరేంట్స్ మీటింగ్‌లో విద్యార్థినుల తల్లిదండ్రులకు బాల్య వివాహాల వలన కలుగు నష్టాల గురించి తెలియజేయాలన్నారు. విద్యార్థులకు ప్రత్యేక నాటికల ద్వారా కార్యక్రమంపై వివరించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరళకుమారి తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

చినగంజాం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని మసీదుపేట సమీపంలోని స్మశానం దగ్గర పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురుని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్.ఐ శీలం రమేష్ గురవారం తెలిపారు. వారి వద్ద నున్న రూ.3200లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

శిథిలావస్థలోని దేవాలయాలకు పునర్జీవం

● పురాతన దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు ● అందిపుచ్చుకోవడంలో ప్రజాప్రతినిధుల చొరవ


బల్లికురవలో శిథిలావస్థలో ఉన్న రామాలయం

బల్లికురవ, డిసెంబరు4(ఆంధ్రజ్యోతి): దేవాలయాల అభివృద్ధికి ప్రజాకూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నుంచి నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.

బల్లికురవలోని పురాతన అంజనేయస్వామి దేవాలయం రామాలయాలు జీర్ణావస్థకు చేరాయి. గతంలో కురిసిన వర్షాలతో ఈ రెండు దేవాలయాల గోడలు పగుళ్లిచ్చి పడిపోయేలా ఉన్నాయి. దీంతో భక్తులు కొంత కాలం నుంచి దేవాలయం వద్దకు కూడా వెళ్లడం లేదు. దీంతో దేవాదాయ శాఖ కింద ఉన్న ఈ రెండు దేవాలయాలను అభివృద్ధి పరచాలని భక్తులు కొంత కాలం నుండి ప్రభుత్వానికి విన్నపాలు చేస్తున్నారు. మంత్రి గొటిపాటి రవికుమార్‌ను గ్రామ పెద్దలు ఇటీవల దేవాలయాల వివరించారు. ముందగా గ్రామస్థులు రూ. 50 లక్షల విరాళాన్ని బ్యాంకు ఎకౌంట్‌లో వేయాలని తదుపరి ప్రభుత్వం దేవాలయ నిర్మాణానికి అవసరమైన మెత్తం నగదును మంజరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు సుమారు రూ. 40 లక్షల మేర ఇప్పటికే విరాళాలు సేకరించి దేవాలయం పేరుపై బ్యాంకులో జమ చేశారు. ప్రభుత్వం రెండు రోజుల క్రితం సీజీఎఫ్ నిధుల కింద మరో రూ.కోటి మంజురు చేసింది. మెత్తం రూ. 1. 50 కోట్లతో శిధిలావస్థలో ఉన్న రామాలయం, అంజనేయస్వామి దేవాలయాల పునఃనిర్మాణ పనులు చేపట్టను న్నారు. పాత దేవాలయాలను తొలగించి అక్కడే నూతన దేవాలయాలను నిర్మించేలా దేవాదాయ శాఖ అధికారుల ద్వారా సన్నాహాలు చేస్తున్నారు. తాము కోరిన వెంటనే నిధులు మంజూరు చేయించిన మంత్రి రవికుమార్‌కు పలువురు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.


జీర్ణావస్థలోని ఆంజనేయస్వామి దేవాలయం

మార్టూరు : నియోజకవర్గంలోని 7 దేవాలయాల పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.8.40 కోట్లు సీజీఎఫ్ నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు గురువారం రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ సీజీఎఫ్ నిధులు(కామన్ గుడ్‌ఫండ్) నుంచి మంజూరుచేస్తూ ఉత్తర్యులు జారీ చేశారు. దీంతో 7 దేవాలయాలకు మంజూరైన నిధులతో ప్రత్యేకంగా ఆలయాల అభివృద్ధి పనులు చేయనున్నారు. తద్వారా దేవాలయాలు కొత్త శోభను సంతరించుకోనున్నాయి. నిధులు మంజూరైన దేవాలయాల పరంగా పర్చూరు మండలంలో పర్చూరులోని వేణుగోపాలస్వామి ఆలయానికి రు1.75 కోట్లు, భీమేశ్వరాలయానికి రు1.50 కోట్లు,దేవరపల్లిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి కోటి రూపాయలు,గర్నెపూడి లోని విఘ్నేశ్వర, విశ్వేశ్వర ఆలయాలకు కోటి రూపాయలు, యద్దనపూడి మండలంలోని అనంతవరంలోని వేణుగోపాలస్వామి దేవాలయానికి రూ. 1.05 కోట్లు, సూరవరపుపల్లిలోని చెన్నకేశవదేవాలయానికి రూ.1.05 కోట్లు, చినగంజాం మండలం సంతరావూరులోని శ్రీరామలింగేశ్వర ఆలయానికి రూ.1.05 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిదులకు 33 శాతం మ్యాచింగ్ గ్రాంట్స్‌తో ఆలయాలు పునర్నిర్మాణం చేపట్టనున్నారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డిలకు పలువురు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఆర్‌ఎంటీల సమస్యలను పరిష్కరించాలి

ఏపీ సీఎంఆర్ టీచర్స్ యూనైటెడ్ ఫోరం


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఆర్‌ఎంటీలు

అద్దంకిటౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): సీఆర్‌ఎంటీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ సీఎంఆర్ టీచర్స్ యూనైటెడ్ ఫోరం జిల్లా నాయకులు ఎం.రమేష్ అన్నారు. గురువారం సమస్యల పరిష్కారించాలని తహసీల్దార్ శ్రీచరణ్‌కు ఎంఈవో కేవీ.శ్రీనివాసరావుకు సీఎంఆర్‌టీలు వినతిపత్రాన్ని అందజేశారు. స్కూల్ కాంప్లెక్స్‌లను ఏ, బీ, క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించుకోవాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. డీఎస్సీలో వెయిటేజి ఇవ్వాలని, ట్రావెలింగ్ అలవెన్స్ పునరుద్ధంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. సమస్యల పరిష్కారంలో భాగంగా ఈ నెల 8న కలెక్టరేట్‌ల వద్ద, డిసెంబరు 22న తేదీన విజయవాడలో ఆత్మగౌరవ దీక్ష చేయాలని ఏపీ సీఎంఆర్ టీచర్స్ యూనైటెడ్ ఫోరం పిలుపు నిచ్చిందన్నారు. అందరూ ఈ నిరసన కార్యక్రమాలల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌ఎంటీలు టి.శంకరరావు, గురవయ్య, రామకృష్ణలు ఉన్నారు.

మార్టూరు : తమ సమస్యల పరిష్కారం కోసం గురువారం మండలంలోని క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లు తహసీల్దారు టి ప్రశాంతికి, ఎంఈవో వస్రామ్‌నాయక్‌లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఆర్‌ఎంటీల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు గద్దె రమేష్ మాట్లాడుతూ గత 9 ఏళ్లనుండి తమ వేతనాలను పెంచలేదన్నారు. ఉద్యోగ భద్రత లేదన్నారు. విద్యార్హతకు తగిన వేతనాలు చెల్లించడం లేదన్నారు.క్లస్టర్ ప్రాతిపదికన నియమించిన తమను ఇతర జిల్లాలకు కేటాయించడం సరికాదన్నారు.తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న ఆత్మగౌరవదీక్షను విజయవంతం చేయాలని కోరారు.

అద్దంకిటౌన్ : సీఆర్‌ఎంటీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని ఏపీసీఎంఆర్ టీచర్స్ యూనైటెడ్ ఫోరం జిల్లా నాయకులు ఎం.రమేష్ అన్నారు. గురువారం సమస్యల పరిష్కారించాలని తహసీల్ధార్ శ్రీచరణ్‌కు, ఎంఈవో కేవీ.శ్రీనివాసరావుకు సీఆర్‌ఎంటీలు వినతి పత్రాన్ని అందజేశారు. స్కూల్ కాంప్లెక్స్‌లను ఏ, బి క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని వి రమించుకోవాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. సమస్యల పరిష్కారంలో భాగంగా ఈ నెల 8వ తేదిన జిల్లా కలెక్టరేట్‌ల వద్ద, డిసెంబరు 22న తేదీన విజయవాడలో ఆత్మ గౌరవ దీక్ష చేయాలని ఏపీసీఎంఆర్ టీచర్స్ టీచర్స్ యూనైటెడ్ ఫోరం పిలుపు నిచ్చిందని అందరు ఈ నిరసన కార్యక్రమాలల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌ఎంటిలు టి.శంకరరావు, గురవయ్య, రామకృష్ణలు ఉన్నారు.

గన్నవరంలో ఘనంగా హిందూసమ్మేళనం


విష్ణుసహస్రనామ పారాయణం చేస్తున్న శ్రీకాంత్‌ప్రభు, భక్తులు

యద్దనపూడి,(మార్టూరు) డిసెంబరు4 (ఆంధ్రజ్యోతి): యద్దనపూడి మండలంలోని గన్నవరం గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో గురువారం హిందూ సమ్మేళనా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో గీత మహాత్యం, గీత సహస్రనామం, శ్రీమద్ భగవద్గీత, విష్ణు సహస్రనామాలను భక్తులు కీర్తించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాంత్ ప్రభూజీ, ముంబాయి నుంచి విచ్చేశారు. ఆయన భక్తులతో విష్ణుసహస్రపారాయణ యజ్ఞం చేయించారు. అనంతరం మరో ముఖ్య అతుథులుగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖుడు కొత్త రామకృష్ణ, నరసరావుపేట నుంచి విచ్చేయగా, ఆర్‌ఎస్‌ఎస్ పర్చూరు ఖండ్ చాలక్ గడగొట్టు రాంబాబు, ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు నర్రాదేవసహాయరావులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ముందు శ్రీకృష్ణుని విగ్రహంతో మహిళలు గ్రామంలోని వీధులలో తిరుగుతూ కోలాటం ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పర్చూరు,యద్దనపూడి, గన్నవరం గ్రామాలకు చెందిన మహిళలు, పురుషులు పాల్గొన్నారు. వారందరికీ హైదరాబాదులో నివాసం ఉంటున్న గ్రామవాసి ఆరే జయరామిరెడ్డి అల్పాహారాన్ని, అన్నదానం ఏర్పాటుచేశారు. గ్రామానికి చెందిన చుండి మురళీకృష్ణ, గొట్టిపాటి సతీష్ కుమార్, చెన్నుపాటి బసవ రాములు, దూళ్లిపాళ్ల వెంకటేశ్వర్లు చెన్నుపాటి పాపారావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సీఆర్పీల సమస్యను పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న నేతలు

బల్లికురవ, డిసెంబరు4(ఆంధ్రజ్యోతి): అరకొర జీతాలతో అవస్థలు పడుతున్న సీఆర్పీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల సీఆర్పీల సంఘం కోరింది. గురువారం తహసీల్దార్ రవినాయక్‌కు వారు ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో తమను వీలనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. గతంలో ఉన్న మాదిరిగానే ప్రయాణ భత్యం ఇవ్వాలన్నారు. అలానే రీటైర్డ్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. సీఆర్పీలకు వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘ నేతలు ఆశోక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టిన పాల ఆటో

● ఆటో డ్రైవర్ మృతి



అద్దంకి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నామ్ రోడ్డులో ఆగి ఉన్న లారీని చీకటిలో గమనించకుండా వెనుక వైపు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైన మురికిపూడి పున్నయ్య (59) మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు అద్దంకి మండలం మణికేశ్వరంకు చెందిన పున్నయ్య పాల ఆటో కు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు సమీపంలోని సూర్య మిల్క్ డెయిరీలో పాల క్యాన్ లు దించి తిరిగి వస్తుండగా అర్ధరా త్రి దాటిన తరువాత నామ్ రోడ్డు లో శాంతినగర్-చ క్రాయపాలెం మధ్య ఎలాంటి సంకేతాలు, లైట్లు లేకుండా నిలిపి ఉన్న లారీని వెనుక నుండి ఢీ కొట్టాడు. తీ వ్ర గాయాలైన పున్నయ్య ను 108 వాహనం లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భార్య కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పిఎస్సై వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. పున్నయ్య కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు.

కడచూపునకు వెళుతూ.. కానరాని లోకాలకు

● కారంచేడు వద్ద కారు టైరు పగిలి సోదరుడు మృతి
● మిగిలిన ఇద్దరు అన్నదమ్ములకు స్వల్ప గాయాలు
● ఓ ఛానల్‌లో వీడియో ఎడిటింగ్ విభాగంలో విధులు


మనోహర్‌రాజ్ (ఫైల్)

చీరాల, పర్చూరు డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : బంధువుని కడచూపుకు కారులో వెళుతూ అకస్మాత్తుగా చోటుచేసుకున్న ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఈ విషాద ఘటన గురువారం మధ్యాహ్నం కారంచేడులో చోటుచేసుకుంది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రం గోల్కొండ క్రాస్ రోడ్స్ రామనగర్‌కు చెందిన ముంగర మనోహరరాజ్(45) ఓ ప్రముఖ న్యూస్‌ఛానళ్లలోని వీడియో ఎడిటింగ్ విభాగంలో పనిచేస్తున్నాడు. చీరాల మండల పరిధిలోని వాడరేవు గ్రామానికి చెందిన వారి బంధువు అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. ఆయన కడచూపు కోసం మనోహరరాజ్ తన ఇద్దరి అన్నదమ్ములు జాన్ సెల్విస్టర్‌రాజ్, నిరీక్షణరాజ్‌లతో కారులో తెల్లవారుఝామున హైదరాబాదు నుంచి బయలుదేరాడు. మరో 20 నిముషాల్లో వాడరేవుకు చేరుకుంటామనుకునే క్రమంలో కారు ప్రమాదం రూపంలో మృత్యువు వెంటాడింది. కారంచేడు సమీపంలో కారుకు ఎడమ వైపు వెనుక టైరు అకస్మాత్తుగా పగిలింది. దీంతో కారు మూడు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో మనోహరరాజ్ అక్కడికక్కడే మృతిచెందగా, మిగిలిన ఇద్దరు అన్నదమ్ములు స్వల్పంగా గాయపడ్డారు. వీరు ప్రస్తుతం చీరాల్లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. దీంతో సమాచారం అందుకున్న బంధువులు వైద్యశాల వద్దకు చేరుకుని బోరున విలపించారు. కారంచేడు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మనోహర్‌రాజుకు భార్య సునీతతో పాటు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న పాప, బాబు సంతానం ఉన్నారు.

ఘంటసాల గానం అజరామరం


ఘంటసాల విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న జానపద కళాపీఠం సభ్యులు

అద్దంకిటౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): సంగీత సామ్రాజ్యానికి గానగంధర్వ ఘంటసాల వెంకటేశ్వరరావు చేసిన సేవలు అజరామరం అని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి సందర్భంగా జానపద కళాపీఠం అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఘంటసాల సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ యూ.దేవపాలన, కార్యదర్శి జ్యోతి చంద్రమౌళి, దాసభారతి అధ్యక్షుడు చెన్నుపల్లి నాగేశ్వరరావు, రోటరీ మాజీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు రోటరీక్లబ్ నివాళి

అద్దంకిటౌన్ : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో గురువారం ఘంటసాల జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఘంటసాల విగ్రహానికి రోటరీ క్లబ్ సభ్యులు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు వంటి మరొక సంగీత దర్శకుడుగాని, గాయకుడు గాని పుట్టడని, శతాబ్ధాల తరబడిన ఆయన పేరు చిరస్థాయిగా ఉంటుందని, కళామతల్లికి ముద్దు బిడ్డయని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు బాచిన శి వధర పూర్ణచంద్రరావు, కార్యదర్శి అ లహరి హరి ప్రసాద్, సంకా బాబు, శేషగిరి రావు, అంజాద్ బాషా, మహమ్మద్ రఫీ, ఆంజనేయులు పాల్గొన్నారు.

భగవద్గీత శ్లోకాల పోటీలలో బంగారు పతకం

అద్దంకి,డిసెంబరు4(ఆంధ్రజ్యోతి):మైసూరులోని దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీలలో అద్దంకికి చెందిన మువ్వల పద్మావతి బంగారుపతకం పొందింది. బంగారు పతకాన్ని మైసూరు దత్తపీఠంలో నిర్వహించిన కార్య క్రమంలో గణపతి సచ్చిదానందస్వామి నుంచి బంగారుపతకం అందుకున్నారు. ఈ సందర్భంగా పద్మావతిని పలువురు అభినందించారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి

● వేటపాలెం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహేంద్రనాథ్


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వేటపాలెం(చీరాల), డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక స్వర్ణ రోడ్డులోని శ్రీశైవ క్షేత్రములో భక్తులు ఘనంగా శ్రీ అనఘా సమేత శ్రీ శివదత్తాత్రేయ స్వామి జయంతిని నిర్వహించారు. అర్చక స్వాములు అప్పాజోసుల బదరీ నారాయణ శాస్త్రి, శ్రీధర్ శర్మ చేతుల మీదుగా స్వామికి పంచ ఫలా అమృతాభిషేకం వైభవంగా నిర్వహించారు. దత్తహోమం, పల్లకి సేవ అందరి కన్నుల పండువగా నిర్వహించారు. పూజల్లో పలువురు ధర్మకర్తలా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేంద్రనాద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సేవలకు అంతరాయం

చీరాల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో నేడు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో సేవలకు అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విఠల్‌నగర్, స్వర్ణ గేటు, బాలసాయినగర్, వైకుంఠపురం, హరిప్రసాద్‌నగర్ ప్రాంతాల్లో అంతరాయం ఉంటుంది. అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వాడరేవు, బుర్లవారిపాలెం, కీర్తివారిపాలెం, పెర్లవారి పాలెం, మున్సిపల్ పరిధిలో జయంతిపేట, మరియమ్మపేట, జాన్‌పేట, ఐక్యనగర్ ప్రాంతాల్లో సేవలకు అంతరాయం ఉంటుందని, అనంతరం యధావిధిగా సేవలు అందుతాయని అధికారులు చెప్పారు.

ఏపీఎన్‌జీవోస్ తాలూకా ఎన్నిక ఏకగ్రీవం

● అధ్యక్షుడిగా తాళ్లూరి సుధాకర్


పర్చూరు ఏపీఎన్‌జీవోస్ నూతన కార్యవర్గం

పర్చూరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఏపీఎన్‌జీవోస్ పర్చూరు తాలూకా ఎన్నికల గురువారం ఏకగ్రీవంగా ముగిసింది. పర్చూరు రోటరీ భవనంలో నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జి.ఇసాక్, ఎన్నికల అధికారిగా పి.శేషగిరిరావు బాధ్యతలు నిర్వహించారు. కార్యదర్శిగా చెరుకూరి ప్రేమ్‌చెండ్, కోశాధికారిగా వివి.నరసింహులు, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.సుమన్, ఉపాధ్యక్షుగా జి.శివనాగరాజు, ఎంపీ.ప్రధామ్ కుమార్‌లు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ముఖ్య అతిధులుగా కె.శరత్‌బాబు, కృష్ణారెడ్డి, సీహెచ్.శేషుబాబు హాజరయ్యారు. బాపట్ల జిల్లా అడహక్ కమిటీ చైర్మన్‌గా పి.నాగేశ్వరరావు, కన్వీనర్‌గా బి.ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

బల్లికురవ, డిసెంబరు4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 58 పాఠశాలల్లో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరేంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంఈవోలు శ్రీనివాసరావు, రమేష్‌బాబులు తెలిపారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేకాధికారిని నియమించామని ఉపాధ్యాయులు సమావేశాల ఫోటోలను ఎంఈవో కార్యాలయానికి పంపించాలన్నారు.